IN MEDIA PUBLICATION PVT LTD
మన మీ వార్త MV NEWS

@vaartanews @mvnewstv www.mivaartanews.com
TGBIL/25/A0512

# మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం

హైదరాబాద్ ఆదివారం 31 మే 2026
సంపుటి : 01 సంచిక : 320
పేజీలు : 12 వెల : 5/-




SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



## ఆపరేషన్ సింధూర్ 2.0'కు భారత్ సన్నద్ధం

- త్రివిధ దళాలు అలర్ట్ అన్న ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది!
- భారత సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది సంచలన వ్యాఖ్యలు
- శత్రు దేశాల కుతంత్రాలను తిప్పికొట్టేందుకు, దేశ రక్షణే ధ్యేయంగా భారత్ 'ఆపరేషన్ సింధూర్ 2.0'కు సన్నద్ధమవుతోంది
- కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్ చర్యలకు ప్రతిస్పందనగా భారత్ అవలంబించిన కఠిన సైనిక వైఖరి ఇంకా కొనసాగుతూనే ఉంది



## యువతకు గుడ్ న్యూస్

- 91 వేల మందికి రాజీవ్ యువవికాసం
- గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి రూ.2546.24 కోట్లతో వార్షిక రుణప్రణాళిక
- 91 వేల మందికి రాజీవ్ యువవికాసం
- రూ.2085 కోట్ల సబ్సిడీ, రూ.461.24 కోట్ల బ్యాంకు రుణం ఆధారంగా పథకాలు అమలు

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల ఆర్థిక అభివృద్ధికి రూ.2546.24 కోట్లతో వార్షిక రుణప్రణాళికను ఆమోదించినట్లు ట్రైకార్ ఎండీ బీఎం సంతోష్ తెలిపారు. ఇందులో రూ.2085 కోట్ల సబ్సిడీ, రూ.461.24 కోట్ల బ్యాంకు రుణం ఆధారంగా పథకాలు అమలు చేస్తామని పేర్కొన్నారు. రాజీవ్ యువవికాసం కింద 91,687 మందికి స్వయం ఉపాధి పథకాలు అమలు చేయనున్నారు. శుక్రవారం ట్రైకార్ బోర్డు సమావేశం జరిగింది. ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్యనాయక్, అధికారులు లక్ష్మీ ప్రసాద్, శంకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎండీ బీఎం సంతోష్ - మిగతా3లో

# వచ్చే ఎన్నికల్లోనూ గెలుస్తాం



- మోటార్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీ చేయం
- బీఆర్ఎస్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్
- ఉచిత విద్యుత్ కొనసాగిస్తే బీఆర్ఎస్ ఎన్నికల నుంచి తప్పుకుంటుందా అని ప్రశ్న
- కేసీఆర్ రైతుల ముసుగులో రాజకీయ లబ్ది కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శ
- హరీశ్‌రావు వైఎస్ఆర్ దగ్గరికి ఎందుకు వెళ్లారు?

హైదరాబాద్

బీఆర్ఎస్‌కి సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మోటార్లకు మీటర్లు పెడితే, రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేస్తే తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ కొనసాగిస్తే బీఆర్ఎస్ ఎన్నికలకు దూరంగా ఉంటుందా అని ప్రశ్నించారు. మాజీ సీఎం కేసీఆర్ రైతుల ముసుగులో రాజకీయ లబ్ధికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నామని, ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని దీనికి కనెక్ట్ చేస్తున్నామని అన్నారు. రైతు డిస్కంతో జవాబుదారీతనం పెరుగుతుందని, దేశంలోనే మొదటిసారిగా ఎక్కడాలేని విధంగా రైతు డిస్కం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. తాము ఏడాదికి రూ.70 వేల కోట్లు అప్పు చేస్తే రూ.95 వేల కోట్ల అప్పు తీరుస్తున్నామన్న రేవంత్ రెడ్డి.. మాజీ మంత్రి హరీశ్‌రావు తాము తీరుస్తున్న అప్పుల - మిగతా3లో



## "విశ్వగురువు అని ప్రగల్భాలు పలకడమే

- ఒక్క పరీక్ష కూడా సరిగ్గా నిర్వహించలేరు"
- మోదీపై రాహుల్ విమర్శలు
- దేశంలో విద్యావ్యవస్థ మాఫియా చేతుల్లోకి వెళ్లిపోయింది
- దేశానికి చదువుకున్న ప్రధానమంత్రి అవసరం ఎంతైనా ఉంది
- కేజ్రీవాల్ ఘాటు వ్యాఖ్యలు

## ప్రపంచంలోనే అత్యంత కచ్చితమైన ఓటర్ల జాబితాలో ఎస్ఐఆర్ ఒకటి



- విపక్షాల విమర్శల వేళ సీఈసీ జ్ఞానేశ్ కుమార్
- గత కొంతకాలంగా ఎస్ఐఆర్‌పై విమర్శలు గుప్పిస్తున్న విపక్షాలు
- సీఈసీతో కలిసి పనిచేస్తున్న దేశంలోని ప్రముఖ న్యాయవాదులందరికీ, అలాగే 11 లక్షల బూత్ స్థాయి అధికారులు, 15 లక్షల బూత్ స్థాయి ఏజెంట్లకు వందనాలు"



## తెలంగాణలో తీవ్రమైన వడగాల్పులు

- పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ
- మహబూబాబాద్, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ
- ఈ ఐదు జిల్లాల్లో తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం
- గంటకు 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం

హైదరాబాద్

సూర్యుడు భగభగమంటున్నాడు. ఈ ఎండలకు తెలంగాణ ప్రజలకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇంటి నుంచి బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. మరోవైపు తీవ్రమైన వడగాల్పులతో సతమతమవుతున్నారు. తీవ్రమైన వడగాల్పుల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఖమ్మం, మహబూబాబాద్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఇవాళ తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, - మిగతా3లో

## కేదార్‌నాథ్ ట్రెక్కింగ్ మార్గంలో భారీ రద్దీ

- ఉత్తరాఖండ్‌లో కొనసాగుతున్న చార్‌ధామ్ యాత్ర
- కేథార్‌నాథ్ ధామ్‌కు భారీగా తరలివస్తున్న భక్తులు
- ఆ నడక మార్గంలో భారీగా రద్దీ
- దీంతో ఇబ్బంది పడుతున్న వృద్ధ భక్తులు, చిన్నారులు



## రాజస్థాన్‌లో ఇసుక తుపాన్ బీభత్సం

- పట్టపగలే చిమ్మచీకట్లు!
- రాజస్థాన్‌లోని చురు, బికనేర్ ప్రాంతాల్లో చెలరేగిన ఇసుక తుపాన్
- ఆ తరువాత కురిసిన భారీ వడగళ్ల వాన





## కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్

- జూన్ 3న ప్రమాణస్వీకారం
- జూన్ 3న డీకే ప్రమాణస్వీకారం
- స్వయంగా ప్రకటించిన కేపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్

# రాష్ట్రంలో కొత్త మార్గంలో హైస్పీడ్ రైలు కారిడార్

- 236 కి.మీ నుంచి 123 కి.మీలకు తగ్గిన ప్రాజెక్టు దూరం
- తెలంగాణలో కొత్త మార్గంలో హైస్పీడ్ రైలు కారిడార్
- భారత్ సిటీ-డ్రైపోర్ట్-హాలియా-వాడపల్లి మీదుగా బుల్లెట్ ట్రైన్
- హైదరాబాద్-చెన్నై ప్రాజెక్ట్ ఎలైన్‌మెంట్‌లో కీలక మార్పులు చేసిన రైల్వేశాఖ



హైదరాబాద్

హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైలు కారిడార్‌కి సంబంధించి ఎలైన్‌మెంట్‌లో కీలక మార్పులు జరుగుతున్నాయి. తెలంగాణలో మొదటగా ఈ కారిడార్‌ను శంషాబాద్‌లో ప్రారంభించి బాటసింగారం, నార్కట్‌పల్లి, సూర్యాపేట, ఖమ్మం మీదుగా ప్రతిపాదించారు. కానీ ఇప్పుడు సర్వేలో ఎలైన్‌మెంట్ మారింది. ఇప్పుడు దీన్ని శంషాబాద్? నుంచి భారత్ సిటీ, డ్రైపోర్ట్, హాలియా, వాడపల్లి మీదుగా ప్రతిపాదించారు. ప్రస్తుతం దీనికి సంబంధించి సర్వే ప్రక్రియ కొనసాగుతోంది. హైదరాబాద్ - చెన్నై హైస్పీడ్ కారిడార్ ప్రాజెక్టు తెలంగాణలో మొదలై ఏపీ మీదుగా తమిళనాడులో ముగిసేలా రూపకల్పన చేశారు. మొదట ప్రతిపాదించిన మేరకు తెలంగాణలో - మిగతా3లో

# వనపర్తి లో కరెంటు ఎద్దడి నీటి సమస్య

- ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి
- ప్రజల కష్టాలు తీర్చాలి
- విద్యుత్ కోతల వల్ల ప్రజలు అవస్థలు
- జిల్లా తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎంఏ ఖాదర్ పాష

**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 30 మన మీ వార్త**

వనపర్తి జిల్లా కేంద్రంలో గత కొన్ని రోజుల నుంచి అప్రకటిత విద్యుత్ కోతలు కొనసాగుతున్నాయని విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల జిల్లా కేంద్రంలో అనేక వార్డుల్లో కరెంటు సరఫరా లో తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని మరోపక్క ప్రజలకు రావడానికి నేటి సరఫరా లో కూడా ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ రాష్ట్ర జన సమితి వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఎం ఏ ఖాదర్ పాష ఆవేదన వ్యక్తం చేశారు. ముందే వేసవికాలం మరోపక్క రోహిణి కార్తి లో ఎండలు తీవ్రంగా ఉన్నప్పటికీ ప్రజలకు త్రాగునీటి సరఫరాతో పాటు విద్యుత్ సరఫరా లో ఎందుకు ఇబ్బందులు వస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. బాధ్యతగల సంబంధిత మిషన్ భగీరథ అధికారులు మున్సిపల్ అధికారులు విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలుపొందిన వార్డు కౌన్సిలర్లు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. నమ్మకంతో ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే కొంతమంది వార్డు సమస్యలను పట్టించుకోకుండా వార్డులో పర్యటించకుండా ఎన్నికల ముందు కనిపించిన నాయకులు తర్వాత అడ్రస్ లేకుండా పోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



అంతేకాక వనపర్తి పట్టణ మున్సిపాలిటీలోని 21వ వార్డు మారెమ్మ కుంట తో పాటు 22వ వార్డు శ్వేతా నగర్ గణేష్ నగర్ 11వ వార్డు రాంనగర్ కాలనీలో అడ్డగోలుగా కరెంటు పోతాను ఉన్నాయని ఎప్పుడూ కరెంటు వస్తుందో ఎప్పుడు పోతుందో అంతు చిక్కడం లేదని ప్రజలు ఎండకు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని రాత్రి వేళలో నిద్ర పట్టకుండా జనం బయటకు వచ్చి అర్ధరాత్రి వేళలో కాలం గడుపు కుంటున్నారని కుంటున్నారని అన్నారు. అదేవిధంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని పాత మార్కెట్ యార్డ్ లో నిర్మించిన టౌన్ హాల్ వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ప్రయోజనం లేదని అన్నారు. జిల్లా కేంద్రంలో నడి ఒడ్డున ఎంతో చూడముచ్చటగా టౌన్ హాల్ నిర్మాణం చేసినప్పటికీ ప్రభుత్వాలు మారిన పాలకులు మారినా టౌన్ హాల్ ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేకుండా పోతుందని ఖాదర్ పాష ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో వనపర్తి శాసనసభ్యుడు తూడి మేఘారెడ్డి తో పాటు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి స్పందించి నిరుపయోగంగా పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయించి టౌన్ హాల్ వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదేవిధంగా నిర్లక్ష్యం వహిస్తే టౌన్ హాల్ శిథిలావస్థకు చేరుకుంటుందని వెంటనే మార్కెటింగ్ శాఖ మున్సిపల్ శాఖ అధికారుల సమన్వయంతో అడ్డంకులను తొలగించాలని ప్రజల ఆస్తిని ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రజాధనం దుర్వినియోగం కాకుండా వెంటనే చర్యలు చేపట్టాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు ఎంఏ ఖాదర్ పాష డిమాండ్ చేశారు...

## జనగామ పదవ తరగతి సప్లిమెంటరీ
# పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

పది సప్లిమెంటరీ పరీక్షలక మొత్తం (151) మంది విద్యార్థుల హాజరు

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**మన మీ వార్త మే 30:వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

జిల్లాలో పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు.
శనివారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జూన్ 5 నుంచి 12 వరకు జరిగే పది సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లా కేంద్రంలోని స్టేషన్ రోడ్డులో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేయగా, మొత్తం (151) మంది విద్యార్థులు ఈ పరీక్ష కేంద్రంలో పరీక్షలు రాయనున్నారన్నారు. ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు.
ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్మెంటల్ అధికారిని నియమించామన్నారు.
పరీక్ష కేంద్రంలో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు తాగునీరు, బెంచీలు, బల్లలు, కుర్చీలు, మూత్రశాలల సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను సమకూర్చాలన్నారు. పోలీస్ ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనంలో నిర్దేశించిన రూట్ లో మాత్రమే పరీక్ష పేపర్లను పరీక్ష కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులకు సూచించారు.
ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, రబ్బర్, హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు.



పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రాథమిక చికిత్స కిట్ లు, ఔషధాలు సరిపడా అందుబాటులో ఉండాలని, పరీక్ష రాసే విద్యార్థుల గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు.
అలాగే ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థిని నిశితంగా పరిశీలించిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని పేర్కొన్నారు. మాల్ ప్రాక్టీస్ కు అవకాశం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఎవరికీ కూడా మొబైల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతి లేదన్నారు. ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు.
అదే విధంగా పరీక్ష ప్రశ్న పత్రాలను, ఓఎంఆర్ షీట్ ల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయాలని, పరీక్ష పూర్తయిన తర్వాత సంబంధిత జవాబు పత్రాలను అత్యంత జాగ్రత్తగా పటిష్ట భద్రత నడుమ నిర్దేశిత ప్రాంతాలకు చేరవేయాలని సూచించారు.
ఈ సమీక్ష సమావేశంలో ఏసిపి భీం శర్మ, ఏసీజీఈ సత్యనారాయణ, జీసీడీఓ గౌసియా బేగం, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, ఎస్ఈ ఎన్పీడీసీఎల్ సంపత్ రెడ్డి, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తాపీ మేస్త్రీలను 'దళారులు' అనడం దురదృష్టకరం:

- క్షమాపణ చెప్పాలని కార్మిక సంఘం డిమాండ్

**జవహర్ నగర్, మీ వార్త, మే 30:**

ఇంటి నిర్మాణ రంగంలో కీలక పాత్ర పోషించే తాపీమేస్త్రి లపై , సెంట్రింగ్ కాంట్రాక్టు మేస్త్రీలు చేసిన అనుచిత వ్యాఖ్యలను భవన నిర్మాణ కార్మిక సంఘం తీవ్రంగా ఖండించింది. తాపీ మేస్త్రి కి హటావో.. సెంట్రింగ్ కాంట్రాక్టర్కు బచావో అనే నినాదం పై జవహర్ నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షులు కొయ్యడ వెంకటేష్,అధ్యక్షులు చెన్నాపురం యాదయ్య,ప్రధాన కార్యదర్శి బూడిద వెంకటేష్ ఇతర సంఘ నాయకులు మండిపడ్డారు.
ఇటీవల ఇంటి నిర్మాణానికి సంబంధించిన ఖర్చుల విషయంలో తాపీ మేస్త్రీలకు, సెంట్రింగ్ కాంట్రాక్టు మేస్త్రీలకు మధ్య కొన్ని మనస్పర్థలు వచ్చాయి. ఈ




సమావేశం లో మాట్లాడుతున్న, గౌరవ అధ్యక్షులు కొయ్యడ వెంకటేష్

క్రమంలో మేస్త్రీలను ఉద్దేశించి 'బ్రోకర్లు', 'దళారులు' అంటూ కొందరు కాంట్రాక్ట్ సెంట్రింగ్ మేస్త్రీలు చేసిన అనుచిత వ్యాఖ్యలు కార్మిక వర్గాన్ని తీవ్రంగా గాయపరిచాయని బూడిద వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఇల్లు నిర్మించడంలో మేస్త్రీ అనే వ్యక్తి ఆ ఇంటికి పెద్దమనిషి లాంటివాడు. అలాంటి గౌరవప్రదమైన స్థానంలో ఉన్న మేస్త్రీలను దళారులతో పోల్చడం చాలా బాధాకరం. ఈ వ్యాఖ్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు, కార్మికుల మనోభావాలను దెబ్బతీసినందుకు సెంట్రింగ్ కాంట్రాక్ట మేస్త్రి లు వెంటనే క్షమాపణ చెప్పాలి. ఒకవేళ క్షమాపణ చెప్పని పక్షంలో భవిష్యత్తులో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కలిసికట్టుగా ముందుకు..

ఈ సందర్భంగా కొయ్యడ వెంకటేష్ మాట్లాడుతూ,చిన్న చిన్న మనస్పర్థలు పక్కన పెట్టి సెంట్రింగ్ మేస్త్రీలు, తాపీ మేస్త్రీలు అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ సమావేశంలో ఎ ఐ ఎఫ్ టీ యూ రాష్ట్ర నాయకులు వై. మల్లేష, సంఘం నాయకులు సి. హెచ్. రమణారెడ్డి మరాఠిబాబు కోట్ల చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేదార్‌నాథ్ ట్రెక్కింగ్ మార్గంలో భారీ రద్దీ

ఉత్తరాఖండ్‌లో ఉన్న ప్రపంచ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన కేదార్‌నాథ్‌కు భక్తులు పోటెత్తుతున్నారు. బాబా కేదార్‌నాథ్‌ను చూసేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. దీంతో కేదార్‌నాథ్ ధామ్‌కు వెళ్లే 19 కిలోమీటర్ల పొడవైన కాలినడక (ట్రెక్కింగ్) మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ కాలినడక మార్గంలో నెలకొన్న రద్దీకి సంబంధించిన అనేక వీడియోలు వెలుగులోకి వచ్చాయి. ఇవి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కేదార్‌నాథ్ ధామ్ ట్రెక్కింగ్ మార్గంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు తీర్థయాత్ర నిర్వహణ, భక్తుల భద్రతకు సంబంధించి తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఈ నడక మార్గంలోని భీంబలి, లించోలి, జంగల్‌చట్టి వంటి కీలక ప్రాంతాల్లో దారి అత్యంత ఇరుకుగా ఉండటం వల్ల భక్తుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఓవైపు వేలాది మంది భక్తులు బాబా కేదార్‌నాథ్ ఆశీస్సుల కోసం కాలినడకన ఈ కఠినమైన యాత్రను సాగిస్తున్నారు. మరోవైపు గుర్రాలు, డోలీలు (పల్లకీలు), స్థానిక సేవా ప్రదాతల రాకపోకలు వివిధ ప్రదేశాలలో రద్దీని మరింత పెంచుతున్నాయి. ఫలితంగా భక్తులు గంటల తరబడి రద్దీలో చిక్కుకుని, ముందుకు సాగడానికి దారి క్లియర్ అయ్యేంత వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు, తుంగనాథ్ ధామ్ వద్ద భక్తుల మధ్య జరిగిన ఘర్షణలకు సంబంధించిన వీడియోలు బయటకు వచ్చాయి. దీంతో పరిపాలనాపరమైన ఏర్పాట్ల సమర్థతపై తీవ్రమైన చర్చ మొదలైంది. కేథార్‌నాథ్ ధామ్ కాలినడక మార్గంలో రద్దీకి సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఈ వీడియోల్లో భారీ సంఖ్యలో భక్తులు ఒకరి వెనుక ఒకరు అతి దగ్గరగా నిలబడి పొడవైన క్యూలలో వేచి ఉండటం స్పష్టంగా కనిపిస్తోంది. భీంబలి, లించోలి ప్రాంతాల్లో పరిస్థితి మరీ క్లిష్టంగా ఉన్నట్లు తెలుస్తోంది. అక్కడ దారి ఇరుకుగా ఉండటం వల్ల రాకపోకలకు తరచుగా అంతరాయాలు కలుగుతున్నాయి. వృద్ధ భక్తులు, మహిళలు, చిన్న పిల్లలతో ప్రయాణించేవారు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

**భద్రతపై భక్తులు ఆందోళన**

మరోవైపు, కాలినడక మార్గంలో భద్రతా ఏర్పాట్లు ఆశించిన ప్రమాణాలకు అనుగుణంగా లేవని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాల్లోనూ, లోతైన లోయలకు ఆనుకుని ఉన్న మార్గాల్లోనూ తగినంత బారికేడింగ్, భద్రతా మౌలిక సదుపాయాల కొరత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. జనాభా నియంత్రణ, యాత్ర నిర్వహణ కోసం పోలీసులు, భద్రతా సిబ్బందిని తగినంతగా మోహరించలేదని ఆరోపిస్తున్నారు. యాత్రికుల భద్రతను నిర్ధారించడానికి, సున్నితమైన ప్రదేశాల్లో అదనపు పోలీసు బలగాలను మోహరించాలని, పటిష్ఠమైన బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, ట్రెక్కింగ్ మార్గం వెంబడి సమర్థవంతమైన జన నియంత్రణ యంత్రాంగాలను అమలు చేయాలని భక్తులు అధికారులను కోరారు. ప్రస్తుతం, కేదార్‌నాథ్ ట్రెక్కింగ్ మార్గంలో పెరుగుతున్న జనసందోహం, తరచుగా ఏర్పడుతున్న రద్దీ పరిస్థితులు భక్తులకు ఆందోళన కలిగిస్తున్నాయి.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించుటే లక్ష్యం

- తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి



**మన మీ వార్త మే 30: వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**



రైతులకు నమ్మకమైన, అధిక దిగుబడిని ఇచ్చే నాణ్యమైన విత్తనాలను అందించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు. శనివారం హన్మకొండ జిల్లా ఐడీఓసీ సమావేశ మందిరంలో హన్మకొండ మరియు వరంగల్ జిల్లాల విత్తన డీలర్లు, సహకార సంఘాల ప్రతినిధులు, ఏఆర్ఎస్‌కే (రూ=ాఖ) కేంద్రాల ప్రతినిధులతో విస్తృత స్థాయి నిర్వహించారు.
?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం లో రైతులు కల్తీ విత్తనాల భారిన పడి నష్టపోతున్న ఈ పరిస్థితులో, రైతులను నాణ్యమైన విత్తనాల వినియోగం దిశగా నడిపించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని తెలియజేశారు.
ఈ రెండు జిల్లాలో ప్రధానంగా సాగు చేస్తున్న పంట వరి. రైతులకు ఆదాయం పెరగాలంటే, రైతులను వరి నుండి ఇతర పంటల ( పెసర, కంది, మినుము, శనగ, వేరుశనగ, నువ్వులు) సాగు వైపు మళ్లించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ?తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ నేరుగా రైతులతో అనుసంధానమై, వారి ద్వారానే విత్తన ఉత్పత్తి చేపడుతుందని చైర్మన్ తెలిపారు. సేకరించిన విత్తనాలను కఠినమైన ప్రమాణ పరీక్షల అనంతరం ధృవీకరించి మాత్రమే రైతులకు అందజేస్తున్నామని అన్నారు. దీనివల్ల రైతులకు నాణ్యతపై పూర్తి భరోసా ఉంటుందని వివరించారు.
?వానకాలం సీజన్‌కు విత్తనాలు సిద్ధం
?ప్రస్తుత వానకాలం (ఖరీఫ్) సీజన్‌కు సంబంధించి జిల్లాలో విత్తనాల కొరత లేదని ఆయన స్పష్టం చేశారు. ?సన్న రకాలు: బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, కెఎన్ఎం 1638.
?దొడ్డు రకాలు: కెఎన్ఎం 118, ఎమ్‌టియు 1010.
పై రకాల విత్తనాలు నిల్వలో సమృద్ధిగా ఉన్నాయని, ప్రభుత్వం సూచించిన రకాలను మాత్రమే డీలర్లు విక్రయించాలని ఆదేశించారు.
పచ్చిరొట్ట విత్తనాలు జీలుగ, జనుము విత్తనాలను కూడా సకాలంలో రైతులకు అందిస్తున్నామని తెలియజేశారు.
?సహకార సంఘాలు, ఏఆర్ఎస్‌కే కేంద్రాలు కేవలం రాయితీ ఉన్న పచ్చిరొట్ట విత్తనాలపైనే కాకుండా, ఇతర పంటల విత్తనాలను కూడా రైతులకు అందించడంలో చొరవ చూపాలని కోరారు. లైసెన్స్ కలిగిన ప్రతి విత్తన డీలర్ విత్తనాభివృద్ధి సంస్థ ఉత్పత్తులను తప్పనిసరిగా విక్రయించాలని సూచించారు.
?ఈ రెండు జిల్లాల సాగు అంచనా ప్రకారం ఈ వానకాలం సీజన్ లో సుమారు 2.68 లక్షల ఎకరాల్లో వరి సాగు అవుతుందని అంచనా వేస్తున్నామని, అందుకు 66 వేల క్వింటాళ్ల విత్తనం అవసరమని తెలిపారు. ఇందులో కనీసం 30 వేల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వం ద్వారా సరఫరా చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.
రాబోయే నూతన విత్తన చట్టం ద్వారా రైతుల హక్కులతో పాటు, డీలర్ల ప్రయోజనాలను కూడా ప్రభుత్వం కాపాడుతుందని అన్నారు.
?ఈ సమావేశంలో , ఇరు జిల్లా వ్యవసాయ అధికారులు (ణూూా), ఏడీఏలు, ఎంఏఓలు, సహకార శాఖ అధికారులు(ణజూ), విత్తనాభివృద్ధి సంస్థ అధికారులు, విత్తన డీలర్లు మరియు ఎఫ్‌పీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాదాపూర్‌లో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

**మే 30 మన మీ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి :-**



- చిన్న శంకరంపేట్ మండలం, మాదాపూర్ గ్రామంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో మెదక్ శాసనసభ్యులు డా. మైనంపల్లి రోహిత్ పాల్గొన్నారు. గ్రామంలోని పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం గ్రామస్తులతో కలిసి ఉత్సాహంగా పోతరాజుల నృత్యంచేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్, మండల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను గ్రామాల్లో ఘనంగా నిర్వహించుకోవడం హర్షణీయమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు.

## ఆర్టీసీ బస్సు లో ప్లాటు డాక్యుమెంట్ మిస్ అయినవి

- వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సైకి ఫిర్యాదు చేసిన బీసం రాజేష్ తండ్రి బీసం రామస్వామి

**వనపర్తి జిల్లా ప్రతినిధి మే 30 మన మీ వార్త**



తమరి తో తెలియజేయడం ఏమనగా నేను అనగా బీసం రాజేష్ తండ్రి బీసం రామస్వామి శాయిన్ పల్లి బిజినపల్లి మండలం నాపేరా రిజిస్ట్రేషన్ కల్గినటువంటి డాక్యుమెంట్ నెంబర్ 807937/2022 గల డాక్యుమెంట్ ప్లాటు నెంబర్ 58 సర్వే నెంబర్ 442/అ2, 442/ఆ5 గల డాక్యుమెంట్ మా నాన్న గారయిన బీసం రామస్వామి వనపర్తి బస్టాండ్ లో నుండి మా సొంత గ్రామం అయిన శాయిన్ పల్లికి ప్రయాణిస్తున సందర్భంలో అనగా రెండు నెలల క్రితం బస్సులో మిస్ అవ్వడం' జరిగింది. నేను, మరియు మా నాన్న చాల చోట్ల వెతికాము వెతికి వెతికి కనిపించకపోవడంతో చివరకు శనివారం రోజు వనపర్తి పట్టణ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సై కి ఫిర్యాదు చేయడం జరిగింది. మా డాక్యుమెంట్లు ఎక్కడ వెతికిన ఆచూకీ లభించకపోవడంతో మీకు తెలియసిస్తున్నాము. కావున నాయందు దయ ఉంచి నాకు మా డాక్యుమెంట్ మిస్సింగ్ సెర్టిఫికేట్ ఇవ్వవలిసిందిగా నా యొక్క మనవి చేస్తున్నాను.

# రాష్ట్రంలో కొత్త మార్గంలో హైస్పీడ్ రైలు కారిడార్

-మొదటిపేజీ తరువాయి

ఈ ప్రాజెక్టు దూరం 236 కి.మీ ఉండగా ఇందుకు 790 హెక్టార్ల భూమి అవసరమవుతుందని గుర్తించారు. ఈ కొత్త ఎలైన్‌మెంట్ ప్రకారం ఈ దూరం 123 కి.మీ మేర ఉంటుంది. ఇదే విషయాన్ని నేషనల్ హైస్పీడ్ రైల్ కారిడార్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి ఇటీవల తెలిపింది.

**నాలుగు స్టేషన్లో రైళ్లు ఆగేలా ఏర్పాట్లు**

శంషాబాద్‌లో ప్రారంభమయ్యే ఈ హైస్పీడ రైలు ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్రంలో భారత్ సిటీ, డ్రైపోర్ట్, హాలియా, వాడపల్లి ఈ నాలుగు ఏరియాలో బుల్లెట్ రైళ్లు ఆగేలా స్టేషన్లను ఏర్పాటు చేయనున్నట్లు నేషనల్ హైస్పీడ్ రైల్ కారిడార్ సంస్థ ప్రతిపాదించింది. వీటిలో డ్రైపోర్ట్, వాడపల్లి, హాలియా స్టేషన్ల ప్రాంతాలన్నీ నల్గొండ జిల్లా పరిధిలోనే ఉన్నాయి. గతంలో భారత్ సిటీ, వాడపల్లి మార్గంలో చెన్నై హైస్పీడ్ కారిడార్ ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం కొంతకాలం క్రితమే కోరింది. ఈ మేరకు కొత్త ఎలైన్‌మెంట్‌లో సర్వే చేస్తున్నట్లు సమాచారం.

**డ్రైపోర్ట్‌కు స్పెషల్ స్టేషన్**

హైదరాబాద్-చెన్నై ప్రాజెక్టులో డ్రైపోర్ట్ స్టేషన్ ప్రతిపాదించడం ఓ ప్రత్యేకత ఉంది. ఇది తెలంగాణకు సముద్ర తీరప్రాంతం లేకపోవడంతో ఈ స్టేషన్?న్ని ప్రత్యేకంగా సరకు రవాణా కోసం డ్రైపోర్టును ఏర్పాటు చేయాలన్న ప్రణాళికలున్నాయి. ఈ నేపథ్యంలోనే హైస్పీడ్? రైలు స్టేషన్?నూ ప్రతిపాదించారు. డ్రైపోర్టులో సముద్రతీరంలోని పోర్ట్? నుంచి జరిగే ఎగుమతులు, దిగుమతులు సరకులను నిల్వ చేయడం వంటివి అలాగే లోడింగ్? వంటి పనులు, కస్టమ్స్? క్లియరెన్స్?లు కూడా నిర్వహిస్తారు. రాష్ట్రం నుంచి ఎగుమతులు, దిగుమతుల రవాణా మరింత వేగవంతంగా జరిగేందుకు వీలుగా డ్రైపోర్ట్? ప్రణాళికలపై ప్రభుత్వం కొంతకాలంగా దృష్టి సారించింది.

**చుట్టు పక్కల ఏమున్నాయంటే?**

ప్రతిపాదిత స్టేషన్లకు సమీపంలోని ప్రాంతాలు, రహదారుల



గురించి నేషనల్? హైస్పీడ్? రైల్? కారిడార్? సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన నివేదకలో వివరాల ఇలా ఉన్నాయి.

డ్రైపోర్ట్? : ఎన్?హెచ్?-19కి 12 కి.మీ దూరం ఉంది. దానికి సమీప ప్రాంతం మాల్? 15 కి.మీలో ఉంటుంది.

హాలియా : స్టేట్? హైవే-167కి కి.మీ దూరం. ఈ స్టేషన్? హాలియా మండల కేంద్రానికి సుమారు 10 కి.మీ దూరంలో ఉంటుంది. దగ్గరి రైల్వేస్టేషన్? మిర్యాలగూడ 35 కి.మీ నల్గొండకు 55 కి.మీ దూరం ఉంది.

వాడపల్లి : స్టేట్? హైవే-167 కి 15 కి.మీ దూరంలో హాలియాకు 33, మిర్యాలగూడకు 60 కి.మీ దూరం ఉంటుంది.

హైస్పీడ్? రైల్వేకు కంట్రోల్ సెంటర్? ఇదే : విమానం దిగిన తర్వాత హైస్పీడ్? రైలు ఎక్కేందుకు వీలుగా శంషాబాద్? విమానాశ్రయం టెర్మినల్? ముందు భాగంగా హైస్పీడ్? రైల్వే స్టేషన్? ప్రతిపాదనలోకి వచ్చింది. అయితే ఇది భవిష్యత్తులో విమానాశ్రయం ముందు భాగంగా విస్తరణ జరుగుతుందని జీఎంఆర్? సంస్థ తెలిపింది. విమానం దిగాక హైస్పీడ్? రైల్వే స్టేషన్?కు చేరుకునేందుకు సుమారు 3 నుంచి 4 కి.మీ దూరం ప్రయాణించాల్సి ఉంది. దీనికోసం మోనో రైళ్లను వినియోగించేలా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఇక్కడే ఈ రైళ్ల ఆపరేషనల్? కంట్రోల్? సెంటర్?ను, ప్రధాన మెయింటెన్స్? డిపోను ఏర్పాటు చేస్తామని ఎన్?హెచ్?ఆర్?సీఎల్? తెలంగాణ సర్కారుకి వెల్లడించింది. ఈ మేరకు హైదరాబాద్? నుంచి బెంగళూరు, చెన్నై, పుణె వైపు ప్రతిపాదించిన మార్గాల్లో నడిచే హైస్పీడ్ రైళ్లకు కంట్రోల్? సెంటర్?గా కానుంది.

# ముష్కిన్ చెరువు మధ్యలో రోడ్డేశారు

హైదరాబాద్ నార్సింగి సమీపంలోని ముష్కిన్ చెరువులో రియల్టర్ల ఆక్రమణలో ఉన్న షెడ్లను హైడ్రా తొలగించింది. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న తాత్కాలిక షెడ్లను ఖాళీ చేయాల్సిందిగా నెలరోజుల కిందటే ఆదేశించిన హైడ్రా చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేస్తోంది. చెరువులోకి వరద నీరు రాకుండా కాలువను మూసేసి నిర్మాణ సంస్థలు ప్రహరీ నిర్మాణం చేశాయి. ముష్కిన్ చెరువు ఎఫ్?టీఎల్? పరిధి 52.20 ఎకరాలు కాగా కొందరు వ్యాపారులు చెత్తను వేరు చేసే యూనిట్లకు అద్దెకిచ్చి మురికికూపంగా మార్చారు. బఫర్ జోన్?తో కలిపి మొత్తం ముష్కిన్ చెరువు 62 ఎకరాలని హైడ్రా తేల్చగా వీటిలో తమ భూమి 18 ఎకరాలు ఉందని పయనీర్ సంస్థ అంటోంది. మరో 12 ఎకరాలు తమదని రైతులు అంటుండగా మరో 4.20 ఎకరాల్ని ఇతరుల క్లైమ్ చేసుకుంటున్నారు.



**34.21 ఎకరాలు కొట్టేసే యత్నం**

రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పలగూడ - నార్సింగి గ్రామాల పరిధిలో హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. చెరువు అభివృద్ధి పేరుతో చేస్తున్న కబ్జాలకు చెక్ పెట్టింది. చెరువులోని రూ.5,500 కోట్లు విలువైన కబ్జాలను తొలగించి భూమిచుట్టూ ఫెన్సింగ్ వేస్తోంది. హెచ్?ఎండీఏ లెక్కల ప్రకారం చెరువు 52.20 ఎకరాల పరిధిలో ఉండగా మధ్యలోంచి కట్ట నిర్మించి 34.21 ఎకరాలు కొట్టేసే ప్రయత్నం జరిగిందని హైడ్రా పేర్కొంది. సీఎస్?ఆర్ నిధులతో చెరువు అభివృద్ధి పనులు చేపట్టిన నిర్మాణ సంస్థ అభివృద్ధి మాటున కబ్జాలకు ప్రయత్నం చేసింది.

గ్రామ రికార్డ్స్ ప్రకారం చెరువు పరిధి 59.11 ఎకరాలు కాగా ఇందులో ప్రభుత్వ శిఖం 20.23 ఎకరాలు మిగతా అంతా పట్టా ల్యాండ్. అక్కడ ఎలాంటి నిర్మాణ పనులు చేపట్టరాదనే నిబంధనల్ని ఉల్లంఘించిన రియల్టర్లు పేదల పేరిట గుడిసెలు వేసి కొట్టేయాలని ప్రయత్నించారు. రెండు నెలల నుంచి ఖాళీ చేయమని చెప్పి తగిన సమయం ఇచ్చిన హైడ్రా పేదలు గుడిసెలు ఖాళీ చేసి వెళ్లిపోవటంతో చెరువు ఎఫ్?టీఎల్? హద్దులు నిర్ధారించి హైడ్రా ఫెన్సింగ్ వేస్తోంది. చెరువు మధ్యలో వేసిన కట్ట తొలగించింది.

**హైడ్రా ముందస్తు చర్యలు**

మరోవైపు రానున్న వర్షాకాలంలో నగర ప్రజలు ఇబ్బందిపడకుండా హైడ్రా ముందస్తు చర్యలు చేపడుతోంది. వరద నీరు సాఫీగా సాగేలా పోలీసు, జీహెచ్ఎంసీ, నీటిపారుదల, ఐఎండీ, యూబీడీ, జలమండలి అధికారులతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమీక్ష నిర్వహించారు. వరద కాలువల్లో పూడిక తీత పనులు ముమ్మరంగా జరగాలని అన్నారు. ఇందుకు హైడ్రా పూర్తి సహకారాన్ని అందిస్తుందని తెలిపారు. జీహెచ్ ఎంసీ పరిధిలో మొత్తం 523 వాటర్ లాగింగ్ పాయింట్లు ఉండగా అందులో 105 వరకూ మేజర్, 157 మీడియం, 261 మైనర్?గా గుర్తించినట్లు వివరించారు. అక్కడ నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని రంగనాథ్ గుర్తుచేశారు.

**అన్ని శాఖలతో హైడ్రా సమన్వయం**

రహదారులపై నీరు నిలిస్తే ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని, గంటల తరబడి ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. వర్షాకాలం ఆరంభం నాటికే సమస్యలు పరిష్కారం జరగాలని ఇందుకు ఆయా శాఖలు ఏ విధంగా ప్రయత్నిస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖలతో హైడ్రా సమన్వయంగా పని చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చెట్లు విరిగిపడి రహదారులపై ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్ ఎంసీ యూబీడీ విభాగం ముందుగానే వాటిని గుర్తించి పరిష్కరించాలని కోరారు.

**ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా**

నగరంలో ఉన్న జలాశయాల్లో నీటి నిలువలను తగ్గించి ఉంచేలా ఇరిగేషన్ విభాగం చర్యలు తీసుకోవాలన్నారు. అప్పుడే వరద నీరు సాఫీగా చెరువుల్లోకి చేరుతుందన్నారు. వరద నివారణ చర్యలు, అత్యవసర వ్యవస్థలపై విస్తృతంగా చర్చించారు. వర్షాకాలం తలెత్తే ట్రాఫిక్ సమస్యలను జాయింట్ సీపీ ట్రాఫిక్ జోయెల్ డేవిస్‌తో పాటు ఆ విభాగం డీసీపీలు, ఏసీపీలు వివరించారు. పోలీసు స్టేషన్‌కు అనుసంధానంగా మాన్సూన్ ఎమర్జన్సీ టీమ్‌లు అందుబాటులో ఉంచాలని కోరారు. గతేడాది నగరంలో తలెత్తే సమస్యలపై హైడ్రా అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్య పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నాలాల విస్తరణ, పూడిక తీత పనులు జరిగిన తీరును తెలిపారు.

# తెలంగాణలోనూ త్వరలో 'కర్ణాటక' సీన్?

రాష్ట్ర మంత్రిమండలి పునర్? వ్యవస్థీకరణ జరుగుతుందన్న ప్రచారం ఊపందుకుంది. దీంతో కొందరు మంత్రుల్లో ఆందోళన మొదలైంది. కర్ణాటక రాజకీయ కార్యక్రమాలు పూర్తవగానే, తెలంగాణ రాష్ట్ర మంత్రిమండలి ప్రక్షాళనపై అధిష్ఠానం దృష్టి సారించనున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మంత్రుల శాఖలు ఎవరివి పోతాయో? ఎవరివి ఉంటాయో? తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి జూన్ నెల 7వ తేదీకి రెండున్నర సంవత్సరాలు పూర్తి కానుంది. ఇప్పటి వరకు పూర్తి స్థాయి మంత్రిమండలి ఏర్పాటు కాలేదు. మరో రెండు మంత్రి పదవులు భర్తీ కావాల్సి ఉండగా, పూర్తి స్థాయిలో మంత్రిమండలి ప్రక్షాళన చేయాలని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ అంశం పార్టీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రెండు మంత్రి పదవుల భర్తీ విషయంలో ఒకటి బీసీ సామాజిక వర్గానికి, మరొకటి రెడ్డి సామాజిక వర్గానికి దక్కే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**దిల్లీలో మంతనాలు**

బీసీ సామాజిక వర్గానికి మంత్రి పదవి దక్కినట్లయితే ప్రస్తుత ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు అవకాశం ఉన్నట్లు చర్చ జరుగుతోంది. రెడ్డి సామాజిక వర్గానికి మంత్రి పదవి దక్కే అవకాశం ఉండటంతో బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిలు ప్రయత్నాలు చేస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే రామ్మోహన్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి దిల్లీ వెళ్లి అధిష్ఠానాన్ని కలిసి తమకు మంత్రి పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది.

**శాఖల్లో మార్పులు చేయాలని అధిష్ఠానం యోచన**

త్వరలోనే మంత్రిమండలి ప్రక్షాళన జరిగే అవకాశం ఉందన్న ప్రచారం పార్టీ వర్గాల్లో విస్తృతంగా సాగుతోంది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొట్టిపారేస్తున్నప్పటికీ, మంత్రుల శాఖల్లో మార్పులు, చేర్పులు జరిగే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. మంత్రుల పనితీరుతో పాటు వారిపై వస్తున్న ఆరోపణలను దృష్టిలో పెట్టుకొని కొందరి శాఖల్లో మార్పులు చేయాలని పార్టీ అధిష్ఠానం యోచిస్తున్నట్లు పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో అసెంబ్లీ స్పీకర్‌గా కొనసాగుతున్న ప్రసాద్ కుమార్ తనకు మంత్రి పదవి ఇచ్చి కేబినెట్‌లో చోటు కల్పించాలని కాంగ్రెస్ పెద్దలను కలిసి విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. ఇదే సమయంలో మంత్రిమండలిలో కీలకంగా ఉన్న కొందరు తమ పదవులు నిలబెట్టుకోవడానికి అధిష్ఠానం చుట్టూ చక్కర్లు కొడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

**పలు అంశాలపై ఆరా తీస్తున్న ప్రభుత్వం**

కొంతమంది మంత్రులు తమ శాఖల్లో పూర్తి స్థాయి పట్టు సాధించకపోయినా, ఇతర కార్యక్రమాల్లో చురుగ్గా కొనసాగుతున్నారని విమర్శలు ఉన్నాయి. ఎవరెవరి పనితీరు ఎలా ఉంది? వారిపై వస్తున్న విమర్శల్లో వాస్తవం ఎంత? ఈ ప్రచారాన్ని ఎవరు నడిపిస్తున్నారు? అనే అంశాలపై ప్రభుత్వం ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. సామాజిక సమీకరణాల సమతౌల్యం కోసం అవసరమైతే ఇద్దరు, ముగ్గురు మంత్రులకు ఉద్వాసన పలికి, వారి స్థానంలో అదే సామాజిక వర్గానికి చెందిన నాయకులకు అవకాశం కల్పించే పరిస్థితులు ఉన్నట్లు పీసీసీ వర్గాలు చెబుతున్నాయి.

మరికొందరికి శాఖల మార్పులు జరిగే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. దీంతో తమ పదవి పోతుందేమోనని కొందరు మంత్రులు, శాఖలు మారుతాయేమోనని మరికొందరు మంత్రులు ఆందోళనకు లోనవుతున్నారు. ఇప్పటికే కొంతమంది మంత్రులు తమ పదవులు నిలబెట్టుకునేందుకు, శాఖలు మారకుండా ఉండేందుకు కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ప్రసన్నం చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. మంత్రిమండలి ప్రక్షాళన జరిగినట్లయితే విస్తరణ కూడా జరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## వచ్చే ఎన్నికల్లోనూ గెలుస్తాం

-మొదటిపేజీ తరువాయి

గురించి ఎందుకు చెప్పడం లేదన్నారు. రూ.54 వేల కోట్లు అప్పులు తీసుకుంటామని ముందే చెప్పామని అన్నారు. ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటి అప్పులు చేయడానికి అనుమతి లేదని తెలిపారు. కేసీఆర్ మీద ఒట్టేసి తాను బీఆర్ఎస్‌లోనే ఉంటానని హరీశ్‌రావు చెప్పాలని కోరారు. గతంలోనూ హరీశ్‌రావు వైఎస్ఆర్ దగ్గరికి వెళ్లారని రేవంత్ ఆరోపించారు. హరీశ్‌రావు ఎవరెవరితో మాట్లాడుతున్నారో తనకు తెలుసునని కానీ తాను చెప్పనని స్పష్టం చేశారు. పార్టీ మీటింగ్ వదిలేసి హరీశ్‌రావు దిల్లీకి ఎందుకు వెళ్లారో చెప్పాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పోటీ చేస్తాయనటంలో అనుమానమే లేదని ముఖ్యమంత్రి చెప్పారు.

**వచ్చే ఎన్నికల్లోనూ గెలుస్తాం**

ప్రాథమిక ఆధారాలతో 2 కేసులు సీబీఐకి ఇచ్చామని, సీబీఐ దర్యాప్తు ఇంకా ఎందుకు జరగట్లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. 2034 వరకు రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటానని మరోసారి స్పష్టం చేశారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్, తనది విజయవంతమైన కాంబినేషన్ అన్న రేవంత్?రెడ్డి.. తమ ఇద్దరి నేతృత్వంలో అన్ని ఎన్నికలు గెలిచామన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహేశ్‌గౌడ్‌కు మంచి పదవి రావొచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు.

**32 శాతం ధాన్యం మాత్రమే కేంద్రం కొంటోంది**

జవాబుపత్రాలు తారుమారు చేసిన గ్లోబరీనా సంస్థ కేటీఆర్ బినామీ సంస్థ అని సీఎం ఆరోపించారు. తెలంగాణలో 32 శాతం ధాన్యం మాత్రమే కేంద్రం కొంటోందని రేవంత్?రెడ్డి అన్నారు. అంతర్రాష్ట్ర జలవివాదాలను పరిష్కరించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ చెప్తున్నారని, ప్రాణహిత ప్రాజెక్టుపై మహారాష్ట్ర సీఎంతో చర్చలకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఆ రాష్ట్ర సీఎం ఎందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదో చెప్పాలన్నారు.

**ఎన్టీఆర్‌ను కులం, ప్రాంతంతో పోల్చడం బుద్ధి లేనితనం**

పోలవరం కోసం 7 మండలాలు ఇచ్చిన మోదీ.. తెలంగాణ కోసం తిరిగి ఇప్పించలేరా అని ప్రశ్నించారు. ఎన్టీఆర్‌ను కులం, ప్రాంతంతో పోల్చడం బుద్ధిలేని తనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పువ్వాడ అజయ్ ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహం పెట్టలేదా.. కమ్మ సంఘానికి కేసీఆర్ 10 ఎకరాలు ఇవ్వలేదా.. అంటూ ప్రశ్నించారు. పొట్టి శ్రీరాములు వర్సిటీకి సురవరం పేరు పెట్టిందే తానేనని ముఖ్యమంత్రి చెప్పారు. ఆంధ్రలో తెలంగాణ వాళ్ల విగ్రహాల గురించి ఏపీలో పార్టీ పెట్టిన కేసీఆర్?ను అడగాలని సూచించారు. కేటీఆర్.. తారకరామారావు పేరు ఎందుకు మార్చుకోవడం లేదని నిలదీశారు. వివాదాలు, సెంటిమెంట్‌తో రాజకీయాలు చేయాలని అనుకోవట్లేదని రేవంత్?రెడ్డి స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పుడే తొందర లేదని సీఎం రేవంత్?రెడ్డి పేర్కొన్నారు.

## యువతకు గుడ్ న్యూస్

-మొదటిపేజీ తరువాయి



మాట్లాడుతూ వార్షిక ప్రణాళికతో 1,36,184 మంది గిరిజన యువతకు లబ్ధి చేకూర్చనున్నట్లు తెలిపారు. రాజీవ్ యువవికాసం, ఆదిమ గిరిజనులకు జీవనోపాధి, గ్రామీణ రవాణా పథకం, గిరిజన రైతులకు యాంత్రీకరణ పథకం, క్యూర్ ప్రాంతంలో ఆటోల రెట్రోఫిటింగ్, సీఎంఎస్టీఈఐ, ఇందిరా సౌరగిరి జలవికాసం, నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమాలుంటాయని వివరించారు.

కార్యాచరణ ఎలా ఉంటుందంటే? : -

రాజీవ్ యువవికాసం కింద 91,687 మందికి స్వయం ఉపాధి పథకాలు అమలు చేయాలి. దీనికోసం రూ.1225.79 కోట్లు కేటాయించారు. ఇందులో రాయితీ రూ.1000 కోట్లు, మిగతా రూ.225.79 కోట్లు బ్యాంకు రుణం.

క్యూర్ ఏరియాలో 7500 మంది లబ్ధిదారుల ఆటోలను 100 శాతం రాయితీతో రెట్రోఫిటింగ్ కింద విద్యుత్తు వాహనాలుగా మార్చుతారు. రూ.150 కోట్లతో ఈ పథకం అమలు అవుతుంది.

13,897 మందికి జీవనోపాధి పథకం అమలు అవుతుంది. మొత్తం వ్యయం రూ.521.24 కోట్లు. బ్యాంకు రుణం 311.24 కోట్లు. ఇందులో రాయితీ రూ.210 కోట్లు.

యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు సీఎంఎస్టీఈఐ కింద 100 యూనిట్లు మంజూరు చేయనున్నారు. మొత్తం రూ.200 కోట్లతో పథకాన్ని అమలు చేస్తున్నారు. ఇందులో సబ్సిడీ రూ.50 కోట్లు, బ్యాంకు రుణం రూ.130 కోట్లు. లబ్ధిదారులు రూ.20 కోట్లు భరించాల్సి ఉంటుంది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన యువత నైపుణ్యాభివృద్ధికి రూ.75 కోట్లు ఖర్చు చేయనుంది. ఇందులో 13,000 మంది లబ్ధిదారులకు నైపుణ్య శిక్షణ అందిస్తున్నారు.

ఇందిరా జలవికాసం కింద 10,000 మంది లబ్ధిదారులకు రూ.600 కోట్ల ఖర్చుతో సోలార్ బోరుబావులతో పాటు పోడు భూములను సాగుయోగ్యంగా మార్చి నీటి వసతి కల్పిస్తున్నారు.

## తెలంగాణలో తీవ్రమైన వడగాల్పులు



-మొదటిపేజీ తరువాయి

కరీంనగర్, జిల్లాలతో పాటు సిద్దిపేట, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. క్యుములో నింబస్ మేఘాల ప్రభావంతో నేడు ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.

**వచ్చే నెల ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం**

తెలంగాణ రాష్ట్రంలో శుక్రవారం 10 జిల్లాల్లో ఎండలు దారెత్తించింది. అత్యధికంగా ఆసిఫాబాద్ జిల్లా దహేగాంలో 46.3 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి, పెద్దపల్లి జిల్లా రామగుండంలో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కాగా, తొమ్మిది జిల్లాల్లోని 46 మండలాల్లో వడగాలులు వీచాయి. ఎక్కువగా మంచిర్యాల జిల్లాలోని 9 మండలాల్లో నమోదయ్యాయి. కాగా కుమురం భీం ఆసిఫాబాద్ 8, పెద్దపల్లి 7, నిర్మల్ 6, మహబూబాబాద్ 3, ఖమ్మం 3, జగిత్యాల 5, సూర్యాపేట 3 ములుగు జిల్లాలోని 2 మండలాల్లో వడగాలులు నమోదయ్యాయి.

శనివారం నల్గొండ, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఆదివారం దక్షిణ, ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. జూన్? ఒకటో తేదీ అనంతరం ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గే అవకాశం ఉందని వివరించింది.

**వడదెబ్బతో పలువురు మృతి**

తెలంగాణలో ఎండల తీవ్రత కొనసాగుతూ ఉండటంతో ప్రజలు ఉక్కపోతతో సతమతమవుతున్నారు. వివిధ జిల్లాల్లో శుక్రవారం వడదెబ్బతో 9 మంది మృతి చెందారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 4, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 2, సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం దెగుల్‌వాడి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికురాలు సంగీత (36), సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం చంద్లాపూర్‌లో ఉపాధి హామీ కూలీ ఇంద్రసేనారెడ్డి (55), నిజామాబాద్ నగరంలో రాచకొండ రాజు (38) చనిపోయారు.


# సంపాదకీయం

## డేటా సెంటర్ల వెనుక రెండో కోణం

ప్రస్తుత ప్రపంచంలో కృత్రిమ మేధ మౌలిక సదుపాయాలు కూడా రహదార్లు, ఓడరేవుల వంటి వ్యూహాత్మక జాతీయ ఆస్తులుగా మారుతున్నాయి. ఇటీవల విడుదలైన ఒక నివేదిక ప్రకారం, రాబోయే ఐదేళ్లలో భారతదేశంలోని డేటా సెంటర్లలో దాదాపు 7 లక్షల గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లను మోహరించే అవకాశం ఉంది. ఇది దాదాపు 23 బిలియన్ డాలర్ల పెట్టుబడి అవకాశాన్ని సృష్టిస్తుంది. దేశంలో ఎఐ స్వీకరణ, డేటా సెంటర్ల విస్తరణ అనేది ఒక భారీ ఆర్థిక అవకాశాన్ని తెరిచింది. 2025 లో 1.6 గిగావాట్ల (జిడబ్ల్యు)గా ఉన్న భారత్ నిర్మిత డేటా సెంటర్ సామర్థ్యం, 2030 నాటికి దాదాపు 5 జిడబ్ల్యుకు చేరుకుంటుందని అంచనా. దీని వలన దాదాపు 25 బిలియన్ డాలర్ల మూలధన పెట్టుబడి అవసరమవుతుంది. 2024లో 10 బిలియన్ డాలర్లుగా ఉన్న భారతదేశపు ఎఐ మార్కెట్, 39 శాతం సమ్మేళన వార్షిక వృద్ధిరేటు (సిఎజిఆర్)తో 2032 నాటికి 131 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని భావిస్తున్నారు. ఇతర అంచనాల ప్రకారం, కృత్రిమ మేధ భారత ఆర్థిక వ్యవస్థకు 2035 నాటికి 1.7 ట్రిలియన్ డాలర్లను జోడించగలదని ప్రభుత్వ అంచనా: ప్రస్తుతం భారతదేశపు టెక్నాలజీ రంగంలో 60 లక్షల మందికి పైగా ఉపాధి పొందుతున్నారు. గత పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం, 2024లో ప్రారంభించిన 'ఇండియా ఎఐ మిషన్' కింద ఇప్పటికే సుమారు 38,231 జిపియులు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ జిపియులు భారతీయ స్టార్టప్‌లు, అకాడమియాకు తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉంచబడుతున్నాయి. ఇది కొత్త రకాల ఉద్యోగాల సృష్టికి అలాగే దేశీయ పరిశోధనలను ప్రోత్సహించడానికి దోహదపడుతుంది. ఎఐ యుగంలో జిపియులు పారిశ్రామిక యంత్రాలతో సమానంగా మారుతున్నాయి. పెద్దఎత్తున కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలకు లభ్యత కలిగిన దేశాలు ఎఐ మోడల్ డెవలప్‌మెంట్, డిఫెన్స్ టెక్నాలజీలు అలాగే ఎంటర్‌ప్రైజెస్, ఆటోమేషన్‌లో అసమాన ప్రయోజనాలను పొందగలవు. అదే సమయంలో, ప్రతి మౌలిక సదుపాయాల విస్తరణ వలే, ఎఐ డేటా సెంటర్లకు కూడా తీవ్రమైన సవాళ్లు ఉన్నాయి. ఎఐ డేటా సెంటర్లు చాలా ఎక్కువ విద్యుత్తును వినియోగించుకుంటాయి. 2030 నాటికి భారతదేశంలో డేటా సెంటర్ లోడ్ 1.2 జిడబ్ల్యు నుండి 4.5 జిడబ్ల్యుకు అవసరమవుతుందని, ఎఐ-డ్రివెన్ ఫెసిలిటీలు మాత్రమే సంవత్సరానికి అదనంగా 40 50 టెరావాట్-గంటల (టిడబ్ల్యుహెచ్) విద్యుత్తును వినియోగించగలవని అంచనా. డేటా సెంటర్లు 2030 నాటికి భారతదేశం మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో దాదాపు 5 శాతాన్ని వినియోగిస్తాయని నివేదికలు హెచ్చరిస్తున్నాయి. దాదాపు 13.5 జిడబ్ల్యు వరకు ఎలక్ట్రిసిటీ డిమాండ్ ను చేరుకోవచ్చు. ప్రస్తుత ఎలక్ట్రిసిటీ గ్రిడ్‌పై ఈ ఒత్తిడి, భారీ స్థాయి విద్యుత్ కోతలకు లేదా వోల్టేజ్ అస్థిరతకు కారణం కావచ్చు. డేటా సెంటర్లు అధిక ఉష్ణోగ్రతను నియంత్రించుకోవడానికి భారీ మొత్తంలో నీటిని ఉపయోగిస్తాయి. 2024లో భారతదేశపు డేటా సెంటర్లు సుమారు 150 బిలియన్ లీటర్ల నీటిని వినియోగించుకున్నాయి. అలాగే 2030 నాటికి ఈ సంఖ్య 358 బిలియన్ లీటర్లకు దాదాపు రెట్టింపు లేదా మూడు రెట్లు అవుతుంది. ఒక్క డేటా సెంటర్ రోజుకు సుమారు 20 లక్షల లీటర్ల నీటిని ఉపయోగించే అవకాశం ఉంది. ఇప్పటికే తీవ్ర నీటి కొరతను ఎదుర్కొంటున్న భారతదేశంలో, ఇది స్థానిక జలాశయాలను మరింత దెబ్బతీస్తుంది. పెద్ద నగరాల్లో డేటా సెంటర్లు కేంద్రీకృతమై ఉండటం వలన ఈ నీటి సంక్షోభం మరింత తీవ్రమవుతుంది. కార్బన్ ఉద్గారాలతోపాటు, ఇంకా పర్యావరణానికి ఇతర నష్టాలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఇ-వేస్ట్ ఉత్పత్తి చేసే దేశం. జిపియులు అలాగే ఎఐ హార్డ్‌వేర్ ర్యాపిడ్ రీప్లేస్‌మెంట్ ఎలక్ట్రానిక్ వేస్ట్ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. అంతేకాకుండా, దక్షిణాసియాలో చాలా వరకు ఎఐ విస్తరణ దృశ్యాలు ఇప్పటికీ స్థిరత్వ పరిగణనలను పూర్తిగా విడిచిపెడుతున్నాయి. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోని 20 శాతం డేటాను సృష్టిస్తుండగా, ప్రపంచంలోని డేటా సెంటర్లలో కేవలం 3 శాతం మాత్రమే ఇక్కడ ఉన్నాయి. ఇది పెద్ద వృద్ధి అవకాశాన్ని సూచిస్తుంది. కానీ భారీ మౌలిక సదుపాయాల పెట్టుబడులు అవసరమవుతాయి. వాణిజ్య దృక్కోణం నుండి, ఇది లాభదాయకంగా కూడా ఉంటుంది. పెద్ద- స్థాయి జిపియు మోహరింపులు 25.5 శాతం నుండి 28 శాతం వరకు అంతర్గత రాబడి రేటును సృష్టించగలవు. ఇది పెట్టుబడిని ఆకర్షిస్తుంది. వచ్చే ఐదేళ్లలో దేశంలో డేటా సెంటర్ కెపాసిటీ సుమారు 1.6 జిడబ్ల్యు నుండి 5 జిడబ్ల్యుకు చేరుకోబోతోంది. ఇది పెట్టుబడిదారులు అలాగే టెక్నాలజీ సంస్థలకు ఒక సువర్ణ అవకాశం కూడా. మరిన్ని కనుగొనండి బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ జాతీయ వార్తలు వార్తల వీడియోలు భారతదేశం తన డేటా సెంటర్ సామర్థ్యాన్ని విస్తరించడం ద్వారా తన కృత్రిమ మేధ లక్ష్యాలను సాధించాలనుకుంటోంది. ఇది అమలు చేయబడిన భారీ పెట్టుబడులు నిస్సందేహంగా ఆర్థిక వ్యవస్థను పునరుజ్జీవింపజేస్తాయి, సాంకేతిక రంగాన్ని ముందుకు నడిపిస్తాయి. అయితే, దీని కోసం అధిక విద్యుత్, భారీ మొత్తంలో నీటి వినియోగం వల్ల కలిగే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడం చాలా అవసరం. భారతదేశం 2030 నాటికి 50 శాతం పునరుత్పాదక ఇంధన లక్ష్యాన్ని చేరుకున్నప్పటికీ, ఎఐ వృద్ధి ఆ ఇంధన పునాదులను పరీక్షించనుంది. అదే విధంగా, తీవ్ర నీటి కొరత ఉన్న దేశంలో, సాంప్రదాయ జల శీతలీకరణ ప్రత్యామ్నాయాలు ఇకపై సాధ్యం కాకపోవచ్చు. అలాగే, నివేదికల ప్రకారం, ప్రస్తుతం రాష్ట్ర స్థాయి డేటా సెంటర్ విధానాలలో సస్టైనబిలిటీ ప్రొవిజన్లు చాలా తక్కువగా ఉన్నాయి. భారతదేశం విజయం సాధించాలంటే, ఈ అంతరాలను వెంటనే పూడ్చుకోవాలి.

# అరాచకమే విధానం

మన విద్యావిధానానికేమైంది? 'నీట్' పోటీ పరీక్ష ప్రశ్నపత్రాల లీక్‌తో మొదలై ఇప్పుడు సీబీఎస్‌ఈ జవాబుపత్రాల తప్పుడు మూల్యాంకనం బయటికొచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన డీఎస్సీలో ప్రశ్నపత్రాలు లీకయ్యాయనీ, పోస్టుల్ని అమ్ముకున్నారనీ, అనర్హులకు దొంగ ర్యాంకులు పంచారనీ వెల్లడై ప్రభుత్వం అభాసుపాలవుతుండగానే, అక్కడ ఎస్సెస్సీ జవాబుపత్రాల మూల్యాంకనం పరమ అధ్వాన్నంగా సాగిందని బట్ట బయలైంది. 'నీట్'కు ఈసారి 22.79 లక్షలమంది పోటీపడ్డారు. వీరంతా అర్ధాకలితో మాడుతూ నెలల తరబడి పట్టణాల్లో, నగరాల్లో ఉండి కోచింగ్ సంస్థలకు వేలాది రూపాయలు అర్పించి చదువుకున్నవారు. కానీ ప్రశ్నపత్రాలు లీకై అదంతా వ్యర్థమైంది. పరీక్ష రద్దయ్యాక పలుచోట్ల నిరాశా నిస్పృహలతో అభ్యర్థులు ఆత్మహత్య చేసుకున్నారు. గత పన్నెండేళ్లలో 15 రాష్ట్రాల్లో 70 ప్రధాన లీక్‌లు చోటుచేసుకున్నాయని ఒక కథనం చెబుతోంది. అదే నిజమైతే ప్రశ్నపత్రాల వెల్లడి యాదృచ్ఛికంగా జరిగింది కాదు. దీనివెనక పెద్ద మాఫియానే ఉండొచ్చు. బట్టబయలైనప్పుడే సమస్య అందరికీ తెలుస్తోంది. నీట్ వివాదం సద్దుమణగకముందే సీబీఎస్‌ఈ వంతు వచ్చింది. ఈ ఏడాది పన్నెండో తరగతి పరీక్షలు 18 లక్షలమంది రాశారు. నిద్రాహారాలు మాని చదువుకున్న ఈ పిల్లల జవాబు పత్రాలు దిద్దటానికి 'హైటెక్' ఆలోచన చేసింది సంస్థ. ఆ పత్రాలను స్కాన్ చేసి వాటి డిజిటల్ ఫైళ్లను అప్‌లోడ్ చేసి మూల్యాంకనం చేసే విధానాన్ని అనుసరించింది. ఆన్ స్క్రీన్ మార్కింగ్(ఓఎస్‌ఎం) అనే ఈ విధానం గురించి తొలి పరీక్షకు పదిరోజుల ముందు పాఠశాలలకు చెప్పిందంటున్నారు. ఇలాంటి కొత్త విధానంపై పాఠశాల ప్రిన్సిపాళ్లకూ, విద్యార్థులకూ అవగాహన కల్పించాలనీ, అభ్యంతరాలు వ్యక్తమైతే ప్రత్యామ్నాయం ఆలోచించాలనీ దానికి లేకపోయింది. తీరా ఈ నెల 13న ఫలితాలు వెలువడినప్పుడు లక్షలాదిమంది విద్యార్థులు నిర్ఘాంతపోయారు. 90 శాతం వరకూ మార్కులొస్తాయని నమ్మినవారి స్కోర్ అడ్డంగా పడిపోయింది. అప్పటికే హార్వర్డ్, బ్రౌన్, యేల్, కార్నెల్ వంటి ఉన్నత శ్రేణి విశ్వవిద్యాలయాల్లో సీట్లు లభించినవారు బావురుమన్నారు. ఈ అరకొర మార్కులతో కనీసం ఆ విశ్వవిద్యాలయాల గేట్లు తాకే అర్హత కూడా ఉండదు మరి! సీబీఎస్‌ఈలో నిరుడు ఉత్తీర్ణత శాతం 88.39 అయితే, ఈసారి 85.29 శాతానికి






పడిపోయింది. 90 శాతంపైగా మార్కులొచ్చినవారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. బ్రిటిష్ వలసపాలకుల హయాంలో 1921లో అత్యున్నత విద్యాప్రమాణాల కోసం స్థాపించిన ఒక సంస్థ కాలక్రమంలో... అంటే 1962లో ఇప్పుడున్న రూపానికి మారింది. అక్కడ ఉత్తీర్ణత సాధించి, సర్టిఫికెట్ తెచ్చుకుంటే ప్రపంచంలో అత్యున్నత శ్రేణి విశ్వ విద్యాలయాలు రెడ్ కార్పెట్ పరిచేంత ప్రతిష్ఠను సీబీఎస్‌ఈ సంపాదించుకుంది. ఆ సంస్థ ఇప్పుడెంతగా భ్రష్టుపట్టిందంటే... పాఠశాలలు మొదలై మూణ్ణెల్లు గడిచి, ఒక యూనిట్ టెస్ట్ కూడా అయినాక, మెడమీద కత్తిపెట్టి త్రిభాషా సూత్రం పేరిట హిందీ లేదా సంస్కృతం నేర్చుకుతీరాలని శాసిస్తోంది. అందుకోసం పాఠ్యపుస్తకం కూడా లేదంటే... ఆరో తరగతి పుస్తకం చదవాలంటోంది. పైగా ఆ మార్కుల్ని పట్టించుకోబోనని అభయమిస్తోంది. ఇంతకన్నా అరాచకం ఉంటుందా అని అందరూ అనుకునేలోగానే ఈ ముదనష్టపు మూల్యాంకనం వెల్లడైంది. డీఎస్సీ నిర్వాకం బయటపడ్డాక, అంతా సవ్యంగానే ఉందంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దబాయిస్తున్న తరుణంలోనే తాజాగా టెన్త్ మూల్యాంకనం అడ్డదిడ్డంగా సాగిన వైనం బయటపడింది. విద్యార్థులు రాసిన కొన్ని జవాబుల్ని పట్టించుకోకపోవటం, దిద్దినా ఆ మార్కుల్ని పరిగణించకపోవటం వంటి చిత్రాలు చోటుచేసు కున్నాయి. తెలివైన విద్యార్థులు అనుమానం వచ్చి రీవెరిఫికేషన్, రీవాల్యుయేషన్ కోసం దరఖాస్తులు చేశాక ఇదంతా బయటికొచ్చింది. పాలన గాలికొదిలిన చోట ఇలాంటి అరాచకాలు జరగటంలో ఆశ్చర్యమేమీ లేదుగానీ...'నీట్' నిర్వహించే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ)కు ఏమైంది? సీబీఎస్‌ఈ ఎలా ధ్వంసమైంది? పాలకులు జవాబుదారీతనంతో వ్యవహరించటం, జరిగే తప్పులకు నైతిక బాధ్యత తీసుకోవటం తప్పనిసర య్యేలా ప్రజలు ఒత్తిళ్లు తెస్తేనే ఈ దుఃస్థితి మారుతుంది. అప్పుడే ఇతర వ్యవస్థలు కూడా తమ వంతు పాత్ర పోషిస్తాయి. లేకుంటే అవి కూడా చోద్యం చూస్తుంటాయి.

# మోదీని రాహుల్ జయించగలడా?

గత సార్వత్రిక ఎన్నికలు ముగిసిన కొద్ది రోజులకు యువ కాంగ్రెస్ శాసనసభ్యుడు ఒకరు నాకు తటస్థించారు. తమ నాయకుడు రాహుల్‌గాంధీకి ఐదు సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు. నేను ఇవ్వగల సలహా ఒక్కటే ఉన్నదని చెప్పాను: వయనాడ్ నుంచి లోక్‌సభకు ప్రియాంకగాంధీ పోటీ చేయకూడదు. నా యీ సలహాను నిర్లక్ష్యం చేస్తారని నిశ్చితంగా చెప్పగలను అని ముక్తాయించాను.

రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ఆయన నాయకత్వం పట్ల విశ్వసనీయతను పెంపొందించిందనడంలో సందేహం లేదు. ఆ యాత్రతో ఆయన ప్రజల మనిషిగా భాసించారు. అయితే సార్వత్రిక ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌ను మళ్లీ ఒక కుటుంబ జమీగా అయిపోవడంతో భారత్ జోడో యాత్ర సత్ఫలితాలు వ్యర్థమైపోయాయి. ప్రియాంకగాంధీ వయనాడ్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. తాను దక్షిణాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నానని, తన సోదరుడు ఉత్తరాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడని, తద్వారా తాము ఈ సువిశాల దేశాన్ని సమైక్యం చేస్తున్నామని ప్రియాంక వాగాడంబరం ప్రదర్శించారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో 99 సీట్లు గెలుచుకుని కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఆవిర్భవించడంతో రాహుల్ విధేయులు ఆయనను ప్రధానమంత్రి కాబోయే వ్యక్తి అని కీర్తించడం ప్రారంభించారు. దేశ రాజధాని న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న మేధావులు, పాత్రికేయులు కూడా ఆ కీర్తనతో ఏకీభవించారు. రెండు సంవత్సరాల తరువాత వెనుతిరిగి చూస్తే వారి ఆనందోత్సాహాలు తొందరపాటుతో కూడుకున్నవని అనిపిస్తోంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలలో కేవలం ఒకే ఒక్క రాష్ట్రం-- కేరళ--లో మాత్రమే కాంగ్రెస్ విజయం సాధించింది. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో కాంగ్రెస్ క్రమంగా వెనుకపడిపోతోంది. ఒకప్పుడు కాంగ్రెస్ ఏలుబడిలో ఉన్న గుజరాత్, మధ్యప్రదేశ్, హర్యానాలో బీజేపీ స్వతస్సిద్ధ పాలకపక్షంగా భాసిల్లుతోంది. కాంగ్రెస్ పతనాన్ని రాహుల్‌గాంధీ నిలువరించలేకపోతున్నారు. 2008లో కాంగ్రెస్ నాయకత్వాన్ని ఆయన లాంఛనంగా చేపట్టినప్పుడు దేశ వ్యాప్తంగా ఉన్న ఆ పార్టీ శాసనసభ్యుల సంఖ్య 1204 నుంచి ఇప్పుడు 676కి పడిపోయింది. రాహుల్‌గాంధీని స్వయంగా కలిసి మాటా మంతీ జరిపాను. ఆయనతో నేను ఉత్తర ప్రత్యుత్తరాలూ సాగించాను. జవహర్‌లాల్ నెహ్రూ మునిమనవడు సద్వర్తనుడు, సందేహం లేదు. ఈ కొద్ది పాటి పరిచయం కూడా లేకపోయినప్పటికీ ఆయన పట్ల నాకు అపార సానుభూతి ఉండేది. ఆయన లోనైన వ్యక్తిగత విషాదాలే ఆ సానుభూతిని కలిగించాయి. యాభై ఐదు సంవత్సరాల వయసులో ఉన్న రాహుల్ తన తల్లి సంకల్పసాధనకు ఒక సాధనంగా మిగిలిపోయాడు. సోనియాగాంధీ ఆదేశం మేరకే ఆయన రాజకీయాలలో ప్రవేశించారనే విషయంలో ఎవరికీ సందేహం లేదు. ఆమె చెప్పిన విధంగానే కాంగ్రెస్‌కు సారథ్యం వహిస్తున్నారు. అయితే మన గణతంత్ర రాజ్యం మౌలిక విలువలు, మనుగడ ప్రమాదంలో పడిన ప్రస్తుత సందర్భంలో ప్రజాచర్చ మారాలి. అది స్పష్టంగా, కఠినంగానే కాకుండా క్రూరంగా కూడా జరగాలి. రాహుల్‌గాంధీ మంచి మనిషి, ఉత్తమ భారతీయుడే. అయితే బీజేపీ విద్వేషపాలనను అంతమొందించేందుకు ఆరాటపడుతున్నవారు తమ ప్రధాన ఆశాజ్యోతిగా రాహుల్‌ను చూడడాన్ని మానుకోవడం మంచిది. ప్రధానమంత్రి పదవి విషయంలో నరేంద్ర మోదీకి భావి సవాల్‌దారు అయిన రాహుల్‌లో క్రమశిక్షణ, హుందాతనం, విద్యార్హతలు, నాయకత్వ నైపుణ్యాలు కొరవడ్డాయి. ఎన్నికల సంఘం పక్షపాత కార్యసరళి లాంటి సమస్యపై కూడా ఆయన నిర్విరామంగా పోరాడలేదు. 'ఓటు చోరీ'పై ఒకరోజు విలేఖర్ల సమావేశంలో పాల్గొని, మరుసటి రోజే యూరోప్ లేదా లాటిన్ అమెరికాకు వెళ్లిపోవడాన్నే దేశ ప్రజలు చూశారు. తన 22 ఏళ్ల రాజకీయ జీవితంలో భారత్ జోడో యాత్ర చేసిన కొద్ది నెలలు మాత్రమే ప్రజాసమస్యలపై ఆయన తదేక దీక్షతో శ్రద్ధ చూపడం జరిగింది. బీజేపీ నాయకులు అటువంటి దీక్షతో 365 రోజులూ రేయింబవళ్లు పనిచేస్తుంటారు. ఈ రోజుల్లో ఆయన తన రాజకీయ కార్యకలాపాలను చాలావరకు సామాజిక మాధ్యమాల ద్వారా నిర్వహిస్తున్నారు. ఆయన పోస్ట్‌లకు వెన్వెంటనే లైక్‌లు వెల్లువెత్తుతాయి. అయితే ఆయన వ్యాఖ్యలు 24 గంటలలోపే పూర్తిగా విస్మృతమయిపో తున్నాయి! 2004లో లోక్‌సభ సభ్యుడుగా ఎన్నికవక ముందు రాహుల్ ఎక్కడైనా ఏదైనా ఉద్యోగం చేశారా లేదా అన్నది ఎవరికీ తెలియదు. యూపీఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో మంత్రిపదవిని చేపట్టేందుకు ఆయన అంగీకరించలేదు. మరి ఆయన ప్రస్తుత కల్లోల అంతర్జాతీయ పరిస్థితులలో ఈ సువిశాల దేశానికి ప్రభావశీల ప్రధానమంత్రి కాగలరని భారతీయ ఓటర్లు ఎందుకు విశ్వసించాలి? గతంలో చేసిన తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోలేని చేతకానితనం రాహుల్‌కు ఉన్నది. 2019లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్ నిర్వహించిన 'చౌకీదార్ చోర్' ప్రచారం ఘోరంగా విఫలమవడమే కాకుండా కాంగ్రెస్‌నే ఎదురు దెబ్బతీసింది. అయినప్పటికీ పాలనా వైఫల్యాలు లేదా తన సొంత పార్టీని గ్రామ స్థాయి నుంచి పటిష్ఠం చేయడంపై దృష్టి పెట్టకుండా ప్రధానమంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేయడాన్ని రాహుల్ కొనసాగిస్తున్నాడు. సందర్భవశాత్తు చాలా మంది పట్టించుకోని ఒక వాస్తవాన్ని చెప్పవలసి ఉన్నది: అధికారం వంశపారంపర్య హక్కు కాదనే విషయాన్ని ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలు నిరూపించాయి. అసోంలో తరుణ్ గొగోయ్ కుమారుడు కాంగ్రెస్ ప్రచారానికి నాయకత్వం వహించడం బీజేపీ విజయానికి దోహదం చేసింది. పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ తన మేనల్లుడు అభిషేక్‌కు అగ్రప్రాధాన్యమివ్వడం ఆమెకే నష్టదాయకమైనది. తమిళనాడులో స్టాలిన్ తన కుమారుడు ఉదయనిధిని అందలాలు ఎక్కించడం విజయ్ విజయానికి విశేషంగా తోడ్పడింది. కేరళలో పినరయి విజయన్ తన అల్లుడిని ప్రమోట్ చేయడం కాంగ్రెస్ విజయానికి సహాయపడింది. ఆయా పార్టీల జయాపజయాలకు ఇంకా చాలా కారణాలు ఉన్నప్పటికీ వంశపారంపర్య రాజకీయాలకు ప్రజల తిరస్కృతి వాటిలో మరింత ముఖ్యమైనది. కాంగ్రెస్ పార్టీ ప్రథమ కుటుంబంపై ఈ విమర్శలు, కేంద్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని ఏ విధంగాను సమర్థించడం కానే కాదు. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలు, ప్రజా వ్యవస్థలను ఎలా నిస్సారం చేస్తోందో, మీడియాను ఎలా బెదిరిస్తూ వస్తోందో, న్యాయవ్యవస్థను ఎలా లొంగదీసుకున్నదో, ప్రజాస్వామ్య ప్రక్రియలను ఎలా బలహీనపరుస్తోందో, మైనారిటీలను ఎంత నిర్దాక్షిణ్యంగా అణచివేస్తోందో, అనుసరిస్తున్న విదేశీ విధానం ఎంత లోపభూయిష్టమైనదో, వైజ్ఞానిక పరిశోధనలకు వాటిల్లుతోన్న నష్టాన్ని ఆశ్రిత పెట్టుబడిదారులకు ఎలా లబ్ధి చేకూర్చుతున్నదీ, మన అడవులు, నేలలు, జలవనరులను ఎలా ధ్వంసం చేస్తుందో నేను ఎప్పటికప్పుడు సవివరంగా వ్యాఖ్యానిస్తూ వస్తున్నాను. మే 2014 నుంచి మన గణతంత్ర రాజ్యం ఇలా భ్రష్టమవుతుండడానికి ప్రధాన కారకులు నరేంద్ర మోదీ, అమిత్ షా, వారి ఆధ్వర్యంలోని బీజేపీ. ఈ నాయక ద్వయం అధికారాన్ని స్వాధీనం చేసుకుని సుస్థిరం చేసుకోవడంలో ఉద్దేశపూర్వకంగానో, అనుద్దేశపూర్వకంగానో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ వారి విధేయులు ఆ ఉభయులకూ సహాయపడుతున్నారనే వింత వాస్తవం ఇప్పుడు స్పష్టంగా కనపడుతున్నది. మన భారత్ భవిష్యత్తేమిటి? నేనేమీ నిరుత్సాహపడడం లేదు. నిరాశాపూరిత వ్యాఖ్యతో నేను ఈ వ్యాసాన్ని ముగించబోవడం లేదు. నిజమే, మోదీ నాయకత్వంలో బీజేపీ ఇప్పుడు ఒక అజేయ శక్తిగా విలసిల్లుతున్నది. ఆ మాటకొస్తే హంగరీలో విక్టర్ ఓర్బాన్, ఆయన నాయకత్వంలోని ఫిడెజ్ దశాబ్దాల పాటు రాజ్యమేలలేదూ? చివరకు ఏమయింది? ఎవరికీ అంతగా తెలియని పీటర్ మాగ్యార్, ఆయన నాయకత్వంలోని టిస్జా పార్టీ ఓర్బాన్‌ను పదవీచ్యుతుణ్ణి చేశాయి. కొమ్ములు తిరిగిన రాజకీయ నాయకులు, సువ్యవస్థిత ప్రతిపక్షాలు సాధించలేనిదానిని మాగ్యార్ సాధించారు. ఇతర విపక్ష నేతలకు సంస్థాగత సాధనాలు రాజకీయ వేదికలు ఉన్నప్పటికీ మాగ్యార్ దేశవ్యాప్తంగా, ప్రత్యేకించి చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో నిర్విరామంగా పర్యటిస్తూ సామాన్య ప్రజలను సమీకరించి, సమైక్యపరిచి అంతిమ విజయాన్ని సాధించారు. పీటర్ మాగ్యార్ లాగా రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ తామెదుర్కొంటున్న ప్రతికూల పరిస్థితులను ధిక్కరించి కదనశంఖం పూరిస్తారని ఆశించగలమా? 2029 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ దేశంలో రాజకీయ చర్చలు ముస్లిం విద్వేష రాజకీయాల నుంచి ఆర్థిక వాస్తవాల వైపు తప్పక మళ్లుతాయి. ఆ విద్వేష రాజకీయాలు జీవన వ్యయాలను తగ్గించవని, గౌరవప్రదమైన ఉపాధిని కల్పించబోవని, తమ పిల్లలకు మంచి భవిష్యత్‌ను ఇవ్వబోవనే సత్యాన్ని మరింత మంది హిందువులు తప్పక గుర్తిస్తారు. కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భావం ఇప్పటికే ఆ సత్యాన్ని ఘోషించలేదూ? అధికార పార్టీ అసత్య ప్రచారాలను యువ భారతీయులు ఇంకెంత మాత్రం విశ్వసించడం లేదని 'బొద్దింకల' ఉద్యమం నిరూపించింది. మోదీ సర్కార్ పాలన పట్ల ప్రజల అసంతృప్తి మరింత తీవ్రమయినప్పుడు దానిని ఒక ప్రభావశీల రాజకీయ శక్తిగా పరిణమింపచేసేది ఎవరు? ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు జాతి ఆర్థిక, సామాజిక పునరుజ్జీవానికి నిర్మాణాత్మక కార్యక్రమాలను దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నివేదించగల నాయకుడు లేదా నాయకులు ఎవరు? జవహర్‌లాల్ నెహ్రూ ముని మనవడు లేదా ముని మనవరాలు గానీ లేదా వారిరువురు గానీ అటువంటి ఉత్తేజకర రాజకీయ చైతన్యాన్ని పురిగొల్పడం అసంభవంగా కనిపిస్తోంది. ఎన్నికల రాజకీయాలలో వారి గత రికార్డే ఈ అభిప్రాయానికి తావిచ్చింది.



## చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

- కేకే కమిటీ సభ్యులు ప్రత్యేక ఉద్యమకారులతో సమావేశం
-ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి మండ్లదేవన్న నాయుడు

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 30 మన మీ వార్త



హైదరాబాదులో 31 తేదీ ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరగనున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల సదస్సుకు కేకే కమిటీ సభ్యులకు జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు ప్రకటనలో పేర్కొన్నారు. కేశవరావు. కే కే . మరియు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీతో సమావేశ జరుగుతుందని తెలిపారు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారం ఉండి ఉద్యమకారులను పూర్తిగా చిన్నచూపు చూస్తూ ఉద్యమకారులను అణచివేసిన ఘనత కెసిఆర్ కు దక్కింది అని ఆవేదన వ్యక్తం చేశారు. వనపర్తి లో కెసిఆర్ కుడి భుజం అని చెప్పుకునే నాయకుడు తెలంగాణ ఉద్యమకారులను పట్టించుకున్న పాపాన పోలేదు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి ఒక కమిటీ వేసి ఉద్యమకారులకు గుర్తింపు కార్డు 250 ఇంటి గజాల స్థలం ఇస్తామని చెప్పడం జరిగింది సీఎం రేవంత్ రెడ్డి కి, వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడిమేఘా రెడ్డి కి ఉద్యమకారుల తరపున ప్రత్యేకత కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను వనపర్తి జిల్లా ఉద్యమకారులు కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు....

## ప్రపంచ పొగాకు నిషేధ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 30 మన మీ వార్త




ప్రపంచ పొగాకు నిషేధ దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లాలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, జిల్లా న్యాయ సేవా సాధికారిక సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం




అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డా. రామచంద్ర రావు , జిల్లా న్యాయ సేవా సాధికారిక సంస్థ జడ్జి కళార్చన , వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ హరిప్రసాద్ గ పాల్గొని పొగాకు వినియోగం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులు తదితర దుష్పరిణామాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పొగాకు నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పొగాకు మరియు దాని అనుబంధ ఉత్పత్తుల వినియోగం కారణంగా ప్రతి సంవత్సరం అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, యువత పొగాకు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించి అందుబాటులో ఉన్న ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. మానసిక ఒత్తిడి, ఆందోళన లేదా ఇతర మానసిక ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు టెలి-మనస్ టోల్ ఫ్రీ నంబర్ 14416కు కాల్ చేసి నిపుణుల సలహాలు పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో డా. రియా శ్రీ , శ్రీనివాస్ కొండ , శ్రీ మధు మోహన్ గౌడ్ , ఎన్సీడీ బృంద సభ్యులు, తెలంగాణ సాంస్కృతిక సారథి సభ్యులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## బీరప్ప గడ్డ లో నూతన సీవరేజ్ పైప్ లైన్ వేయిస్తా : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, మే 30 ( మన మీ వార్త):



బీరప్ప గడ్డ డివిజన్ లోని లైబ్రరీ ఎదురుగా ఉన్న తిరుపతి గల్లీలో నూతన రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న సందర్భంగా బీరప్ప గడ్డ బస్తీ వాసులు నూతన రోడ్డు తో పాటు బాగా పాడైపోయిన సివరేజ్ పైప్ లైన్ ని కూడా మార్చి నూతన పైప్ లైన్ వేయాల్సిందిగా మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ లకు తెలపడం జరిగింది .బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ వెంటనే బస్తీ వాసులని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసానికి తీసుకువెళ్లి నూతన సేవరేజ్ పైప్ లైన్ వేయించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఎమ్మెల్యే కి వివరించడం జరిగింది. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెంటనే వాటర్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ తో ఫోన్ ద్వారా మాట్లాడి వెంటనే నూతన సివరేజ్ పైప్ లైన్ వేయాల్సిందిగా వారిని కోరడం జరిగింది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పంకజ వారం రోజుల్లో నూతన సీవరేజ్ పైప్ లైన్ వేయించుటకు ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. చెప్పిన వెంటనే స్పందించి నూతన డ్రైనేజీ పైప్ లైన్ వేయించుటకు ప్రత్యేక చొరవ తీసుకున్న మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లకు బస్తీ వాసులు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి వంజరి నర్సింగరావు, కావాలి తిరుపతి యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి,వెంకట్ రెడ్డి,భాస్కర్ ముదిరాజ్, మహేశ్వరి ,సుగుణమ్మ, ఉమా ,పద్మ, సువర్ణ తిరుపతమ్మ మరియు బస్తీ వాసలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతుల గోస వినిపించదా?.. ప్రభుత్వ తీరుపై లింబా(బీ) రైతుల తిరుగుబాటు



పంట దగ్ధం చేస్తు నిరసనలు తెలుపుతున్న రైతులు



కొనుగోలు కేంద్రంలో పేరుకుపోయిన వరి ధాన్యం



వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నుండి తరలించాలని నిరసన తెలుపుతున్న రైతులు

- కొనుగోలు చేసిన వరి ద్యాన్యంను తరలింపులో తీవ్ర జాప్యం
- కొనుగోలు చేసి వారాలు గడిచినా రాని లారీలు
- వాతావరణ మార్పులతో పంట నష్టంపై రైతుల ఆందోళన
- "ఇలాంటి దుస్థితి ఎప్పుడూ చూడలేదు" అంటూ ప్రభుత్వంపై మండిపాటు

కుంటాల మే 30 (మన మీ వార్త జిల్లా ప్రతినిధి )

నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని లింబా (బీ) గ్రామంలో రైతుల ఆవేదన ఆగ్రహంగా మారింది. ఎంతో కష్టపడి పండించిన వరి పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు సేకరించి వారాలు గడుస్తున్నా, పంటను తరలించేందుకు లారీలు పంపకపోవడంపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

కొనుగోలు ప్రక్రియ పూర్తయినా పంట ఇంకా కొనుగోలు కేంద్రాల వద్దనే పేరుకుపోయి ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల వాతావరణ పరిస్థితులు మారుతుండటంతో వర్షాలు కురిస్తే పంట తడిసి నష్టపోతుందనే భయంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి కారణంగా తమ శ్రమ వృథా అయ్యే పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.
"గతంలో ఏ ప్రభుత్వ హయాంలోనూ ఇలాంటి పరిస్థితి చూడలేదు. కొనుగోలు చేసిన పంటను నెలల తరబడి కేంద్రాల వద్దే ఉంచడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని ప్రశ్నించేలా ఉంది" అని గ్రామ రైతులు మండిపడ్డారు.
ప్రభుత్వ వైఖరికి నిరసనగా రైతులు కొనుగోలు కేంద్రం వద్ద పోనీ సంచులు, వరి పంటను దగ్ధం చేస్తూ ఆందోళన నిర్వహించారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరును

"పంట పండించేందుకు కుటుంబమంతా శ్రమించాం. బ్యాంకులు, ప్రైవేట్ వ్యక్తుల వద్ద అప్పులు చేసి సాగు చేశాం. ఇప్పుడు పంట కొనుగోలు చేసిన తర్వాత కూడా కేంద్రాల్లోనే ఉండిపోవడంతో రాత్రిళ్లు నిద్ర పట్టడం లేదు. ఆకాశంలో మేఘాలు కనిపించిన ప్రతిసారి గుండె దడ పెరుగుతోంది. మా చెమటతో పండించిన పంట వర్షానికి తడిసి పాడైతే మా కుటుంబాలు ఆర్థికంగా కుప్పకూలిపోతాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలి."

ఖండిస్తూ వెంటనే లారీలను పంపించి కొనుగోలు చేసిన వరి పంటను తరలించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతుల గోడును ఆలకించి, నిల్వలో ఉన్న వరి పంటను వెంటనే తరలించేందుకు చర్యలు చేపట్టాలని గ్రామ రైతులు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. లేదంటే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ప్రజల భద్రతలో రాజీ లేదు ప్రతి పోలీసు అధికారి బాధ్యతా యుతంగా పనిచేయాలి జిల్లా ఎస్పీ

- కేసుల దర్యాప్తునందు నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- రాత్రి సమయాలలో అనవసరంగా రోడ్లపై తిరిగే వారినీ కట్టడి చేయండి
- సైబర్ మోసాలు, బాల్యవివాహాలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించాలి
- ప్రతి ఒక్క రికార్డును క్రమం తప్పకుండా ప్రతిరోజు నవీకరించాలి
- జిల్లా పోలీసు అధికారులతో నెలవారీ నేరసమీక్ష సమావేశం నిర్వహించిన
- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 30 మన మీ వార్త





ప్రజల విశ్వాసమే పోలీసు శాఖకు అతిపెద్ద బలం. ప్రతి పోలీసు అధికారి ప్రజలకు చేరువగా ఉంటూ, వారి సమస్యలను తెలుసుకొని వెంటనే స్పందించాలి. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నివారణ, సైబర్ మోసాల అరికట్టడం, గ్రామ స్థాయిలో భద్రతా వ్యవస్థను బలోపేతం చేయడం ప్రతి పోలీసు అధికారి బాధ్యతని జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ పేర్కొన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లాలోని డిఎస్పీలు, సీఐలు,అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలతో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి , ఐపీఎస్. నెలవారి నేరసమీక్షా సమావేశం నిర్వహించి పెండింగ్ కేసులు తెలుసుకొని చాలా కాలము నుండి పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను సంబంధిత అధికారులు పూర్తి చేయాలని, పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులకు సంబంధించిన డాక్యుమెంట్స్ ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్స్, మెడికల్ సర్టిఫికెట్ త్వరగా తెప్పించి కేసులు ఛేదించాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రతి ఎస్సై తమ పరిధిలోని గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శించి, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలి. గ్రామ పోలీసుఅధికారులు తామందుకున్న గ్రామాలపై పూర్తి అవగాహనతో ఉండి, ముందస్తు సమాచార సేకరణపై దృష్టి పెట్టాలి. రౌడీ షీటర్స్, సస్పెక్ట్‌ల కదలికలపై నిఘా ఉంచాలి. బ్లూకోల్ట్స్ మరియు నైట్ పెట్రోలింగ్ సిబ్బంది ఫింగర్ ప్రింట్ డివైస్‌లు వినియోగించి అనుమానాస్పద వ్యక్తుల వివరాలు సేకరించాలి. ఆన్లైన్ సైబర్ మోసాలపై ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలి. గుర్తు తెలియని నంబర్ల నుండి వచ్చే వీడియో కాల్స్, డిజిటల్ అరెస్టులు, పోలీస్ పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్‌ను నమ్మకూడదని ప్రజలకు తెలియజేయాలి.



మోసాలకు గురైన వెంటనే, మొదటి గంటలోపే పిర్యాదు చేసేలా అవగాహనా కల్పించాలి, సమాజ భద్రతలో సిసి కెమెరాల ప్రాధాన్యత ఎంతో ఉందని, ప్రతి గ్రామం, వీధి, పరిశ్రమలు, పవిత్ర స్థలాల్లో కమ్యూనిటీ సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇంటికి ఏర్పాటు చేసిన కెమెరాల్లో వీధి దిశకు ఎదురుగా ఉన్నవాటిని కూడా జియో ట్యాగింగ్ చేయించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలని ఎస్సైలకు సూచించారు. 100 డయల్ కాల్స్‌కు త్వరితగతిన స్పందిస్తూ, ప్రజల నమ్మకాన్ని మరింతగా పెంపొందించుకోవాలని ఎస్పీ ఆదేశించారు.

జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపడానికి ప్రత్యేక కార్యచరణను అవలంబిస్తూ, ఓపెన్ డ్రింకింగ్, గ్యాంబ్లింగ్, గేమింగ్, మట్కా లాంటి వాటిని పూర్తిగా రూపుమాపేల కృషి చేయాలని తెలిపారు. పోలీస్టేషన్ల పరిధిలో దొంగతనాలు జరగకుండా గట్టిగా గస్తీ నిర్వహిస్తూ రాత్రి సమయాలలో అనవసరంగా రోడ్లపై తిరిగే వారినీ కట్టడి చేసి ఫింగర్ ప్రింట్స్ పరికరం ద్వారా తనిఖీలు చేస్తూ దొంగతనాలను జరుగ కుండా ఆరికట్టాలని ఎస్పీ గారు అన్నారు. పోలీస్టేషన్లో ఉండే రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్క రికార్డును కచ్చితంగా క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయుతంగా రికార్డుల నిర్వహణ చేపట్టాలని ఎస్పీ అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ, రాజేష్ మీనా, ఐపీఎస్. వనపర్తి డిఎస్పీ , గిరిబాబు డిసిఆర్బీ డిఎస్పీ, బాలాజీ నాయక్, వనపర్తి సీఐ, సుగంధ రత్నం,కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూరు సీఐ,శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ,నరేష్, వనపర్తి జిల్లాలోని ఎస్సైలు, డిసిఆర్బి, ఐటి కోర్, కమ్యూనికేషన్, ఫింగర్ ప్రింట్స్,విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

# రైతులకు ఇబ్బంది కలగకుండా త్వర త్వరగా ధాన్యం కొనుగోలు చేయాలి

- తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి

మే 30 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి





మాసాయిపేట మండల కేంద్రంలో పిఎసిఎస్ ద్వారా ఏర్పాటుచేసిన గోదాం ను బొమ్మారం లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని దిగుమతి చేపట్టాలని సూచించారు. సంబంధిత అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. బిల్లుల్లో నిర్వహిస్తున్న రికార్డును తనిఖీ చేసి ధాన్యం నిల్వల పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన దాన్యం లారీలను ఆలస్యంగా చేయకుండా వెంటనే దిగుమతి చేసుకొని తిరిగి కొనుగోలు కేంద్రాలకు పంపించాలని మిల్లర్లకు సూచించారు. రైతులు ధాన్యం అమ్మకాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరానికి అనుగుణంగా ఏర్పాటు చేసుకొని వేగవంతంగా ధాన్యాన్ని దిగుమతి చేపట్టాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియలో జాప్యం జరిగితే రైతులు నష్టపోతారని పేర్కొన్నారు. దాన్యం సేకరణ నిల్వ రవాణా ప్రక్రియను సమన్వయంతో నిర్వహించి రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు మిల్లర్లు కలిసి పనిచేయాలని ఆర్డిఓ జయచంద్ర రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జ్ఞాన జ్యోతి పిఎసిఎస్ డైరెక్టర్ నర్సింలు ఉన్నారు.

## మర్యాదపూర్వకంగా కలిసిన, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆర్ డి ఓ వెంకన్న వినతి పత్రం అందజేశారు



పరకాల ప్రతినిధి మన మీ వార్త

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని నూతనంగా వచ్చిన ఆర్ డి ఓ వెంకన్న మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అనంతరం విద్యారంగ సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది పరకాల పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలని శిథిల అవస్థలు ఉన్న ప్రభుత్వ పాఠశాలను నూతన బిల్డింగ్ నిర్మించాలి .పరకాల పట్టణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు అందించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ జిల్లా కమిటీ సభ్యు డు హేమంత్. పట్టణ కార్యదర్శి సాయి తేజ. ప్రవీణ్ బన్నీ పాల్గొన్నారు

# పోలీసు శాఖలో క్రమశిక్షణ, నిజాయితీ, విధి నిబద్ధతకు చిరునామాగా నిలిచిన ఎస్సై సుబ్బరాజుకు ఘన వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ

- కానిస్టేబుల్ స్థాయి నుంచి ఎస్సై స్థాయికి ఎదిగిన సుబ్బరాజు ప్రయాణం యువ పోలీసులకు స్ఫూర్తిదాయకం
- పదవీ విరమణ ఉద్యోగానికి మాత్రమే సేవాభావానికి కాదు
- అన్ని పదవీ విరమణ ప్రయోజనాలు త్వరితగతిన అందించాలని అధికారులకు ఆదేశాలు
- 37 ఏళ్ల అంకిత సేవలకు ఘన వందనం
- జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 30 మన మీ వార్త




ప్రజాసేవను పరమావధిగా భావిస్తూ, క్రమశిక్షణను జీవిత సూత్రంగా చేసుకుని, 37 సంవత్సరాలపాటు పోలీసు శాఖలో విశిష్ట సేవలు అందించిన జిల్లా పోలీసు కార్యాలయం కంట్రోల్ రూమ్ ఎస్సై సుబ్బరాజు కి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్. ఘనంగా వీడ్కోలు పలికారు.జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ఎస్పీ సుబ్బరాజు ని, వారి సతీమణిని పూలమాలలు, శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అందజేసి వారి విశిష్ట సేవలను కొనియాడారు.విధి ముగిసినా సేవల స్ఫూర్తి చిరస్థాయిగా నిలుస్తుంది. సుబ్బరాజు  సేవలు పోలీసు శాఖ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయి.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు ఉద్యోగం అనేది కేవలం ఉపాధి కాదు... అది సమాజ భద్రత కోసం చేసే త్యాగయాత్ర. అలాంటి యాత్రను 37 సంవత్సరాలపాటు అత్యంత నిజాయితీతో, నిబద్ధతతో కొనసాగించిన అధికారి సుబ్బరాజు “ అని పేర్కొన్నారు. 1989లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా సేవలు ప్రారంభించిన సుబ్బరాజు , తన కృషి, పట్టుదల, క్రమశిక్షణతో అంచెలంచెలుగా ఎదిగి సబ్ ఇన్‌స్పెక్టర్ హోదాను అందుకోవడం ప్రతి పోలీసు సిబ్బందికి ఆదర్శమని అన్నారు. మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ , గద్వాల్, వనపర్తి తదితర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో సైతం ధైర్యసాహసాలతో సేవలందించి, తన సర్వీసు కాలమంతా ఎటువంటి ప్రతికూల వ్యాఖ్యలు లేకుండా విధులు నిర్వర్తించడం ఆయన నిష్కళంక సేవలకు నిదర్శనమని కొనియాడారు. కష్టపడి పనిచేసే వారిని చరిత్ర ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. సుబ్బరాజు సేవలు శాఖకు గర్వకారణం. ఆయన చూపిన విధి నిబద్ధత, ప్రజల పట్ల మానవీయ దృక్పథం, సహోద్యోగులతో స్నేహపూర్వక వైఖరి యువతరం పోలీసులకు మార్గదర్శకంగా నిలుస్తాయి” అని ఎస్పీ పేర్కొన్నారు.పదవీ విరమణ ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక కొత్త అధ్యాయమని, ఉద్యోగ బాధ్యతల నుంచి విముక్తి పొందిన అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందించే జీపీఎఫ్, ఇన్సూరెన్స్, ఇతర పదవీ విరమణ ప్రయోజనాలను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే పదవీ విరమణ అనంతరం అందాల్సిన అన్ని ఆర్థిక ప్రయోజనాలు, బకాయిలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాజేష్ మీనా, ఐపీఎస్.,, వనపర్తి డీఎస్పీ, గిరిబాబు, డీసీఆర్‌బీ డీఎస్పీ, బాలాజీనాయక్,వనపర్తి సీఐ సుగంధరత్నం, కొత్తకోట సీఐ రాంబాబు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు తదితర అధికారులు, సుబ్బరాజు కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

# అమ్మాయిలు బాల్య వివాహాలను వ్యతిరేకించాలి,రక్తహీనతపై అవగాహన కలిగి ఉండాలి





- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- బాలికలు పోక్సో చట్టంపై అవగాహన పెంచుకోవాలి, ప్రశ్నించే తత్వాన్ని కలిగి ఉండాలి
- వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాల్లో భాగంగా స్నేహ బాలికల సంఘాల మాక్ పార్లమెంట్ నిర్వహణ

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 30 మన మీ వార్త

అమ్మాయిలు బాల్యవివాహాలను వ్యతిరేకిస్తూ, సమాజంలో అన్ని అంశాలపై సమగ్ర అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు.శనివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్నేహ (కిషోర బాలికల సంఘాలు)కు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలికలు ప్రధాన మంత్రి, స్పీకర్, ఎంపీల పాత్రలను ఎంతో ఉత్సాహంగా పోషిస్తూ పార్లమెంట్ సమావేశాన్ని నిర్వహించారు. మహిళా సంక్షేమం, మహిళల ఆరోగ్యం, అభివృద్ధి, వరి కొనుగోలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పలు సామాజిక అంశాలపై చర్చించారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ... కిషోర బాలికల కోసం ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. సమాజంలో ఐక్యత చాలా ముఖ్యమని, బాలికల కోసం మాక్ పార్లమెంట్ నిర్వహించడం మంచి సాధనగా అభివర్ణించారు. సమావేశంలో విద్యార్థినులు మహిళల్లో రక్తహీనత, సమాజంలో జరుగుతున్న పలు సమస్యలపై ప్రశ్నలు అడగడం అభినందనీయమని అన్నారు. పార్లమెంట్‌లో చర్చించినట్లుగా ప్రతి ఒక్కరూ రక్తహీనత పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యంగా మరియు బలంగా ఉండాలని సూచించారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా స్ఫూర్తి పొంది పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. బాల్య వివాహాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని, వాటిపై గళం వినిపించాలని అన్నారు. ఉన్నత విద్య పూర్తి చేసిన తర్వాతే వివాహం చేసుకోవాలని సూచించారు. గత మూడు సంవత్సరాల్లో జిల్లాలో 60 బాల్య వివాహాలు జరిగినట్లు తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహ సమాచారం తెలిసినా వెంటనే 1098 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని కోరారు. విద్యార్థినులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి మాట్లాడుతూ... బాలికలు మధ్యలో చదువులు మానేయకుండా ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. బాలికలకు విద్యనే అత్యంత ప్రాధాన్యత కావాలని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని లక్ష్యాలను సాధించాలని అన్నారు. ప్రస్తుత కాలంలో బాలికలకు అనేక సవాళ్లు ఉన్నాయని, వాటిని అవగాహనతో అధిగమించాలని సూచించారు. యాంటీ సోషల్ ఎలిమెంట్స్ వలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని, ప్రతి ఒక్కరికీ పోక్సో చట్టంపై అవగాహన ఉండాలని తెలిపారు. ప్రతి విషయాన్ని ప్రశ్నించే అలవాటు పెంపొందించు కోవాలని, ఏ రంగంలో ఉన్నా ఉత్తమ స్థానాన్ని సాధించాలని అన్నారు. అలాగే అవసరమైన సందర్భాల్లో ధైర్యంగా “నో” చెప్పే అలవాటు కూడా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా మహిళా సంఘాలకు వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన కమిషన్ చెక్కులను, ఎఫ్ పి ఓ సంఘాలకు సంబంధించిన చెక్కులను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా బాలికల సంరక్షణకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో డిఆర్డిఓ ఉమాదేవి, డీఎస్పీ బాలాజీ నాయక్, డి సి ఓ రాణి, డి ఐ ఓ జ్యోతి, డి డబ్ల్యు ఓ సుధారాణి, డిఎంహెచ్వో సాయినాథ్ రెడ్డి, డి ఐ ఈ ఓ నరేంద్ర, కేజీబీవీ అధికారిని, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, విద్యార్థులు, స్నేహ సంఘాల బాలికలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు....

# జిహెచ్ఎంసి కార్మికుల డిమాండ్ల సాధనకై జూన్ 9 వ తేదీన ఎంఎంసి తార్నాక ప్రధాన కార్యాలయం వద్ద చేపట్టే ధర్నాను జయప్రదం చేయండి.

---ఉప్పల్ సిఐటియు కార్యదర్శి జే. వెంకన్న పిలుపు

ఉప్పల్, మే 30 ( మన మీ వార్త) :

జిహెచ్ఎంసి కార్మికులను పర్మనెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం జూన్ 9 న మల్కాజిరి మున్సిపల్ కార్పొరేషన్ తార్నాక హెడ్ ఆఫీస్ దగ్గర ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ శనివారం సిఐటియు ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జే. వెంకన్న, సిఐటియు ఎండి గౌస్ పి రాజు  లు శ్రీనివాసపురం గాంధీనగర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రాంతాల్లో  జిహెచ్ఎంసి కార్మికులతో సమావేశం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జూన్ 9 న జరిగే మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ధర్నాను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్



కోడ్ల అమలును వ్యతిరేకించాలని, మున్సిపల్ కార్మికులందరిని పర్మినేంట్ చేయాలని, కనీసవేతనం రూ.26,000/లు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మూడు. కార్పొరేషన్లలో పని చేస్తున్న కార్మికులందరికి జిహెచ్ఎంసిలో చెల్లిస్తున్న వేతనాలను తక్షణమే చెల్లించాలి. ప్రమాదాల్లో మరణించిన మున్సిపల్ కార్మికులకు రూ.25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేశారు. 60 సం॥రాల వయస్సు పైబడిన కార్మికులను తొలగిస్తే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి రిటైర్మెంట్ బెన్ఫిట్ రూ.10 లక్షలు, వారసులు లేని వారికి రూ.16 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు రూ.30,000/-లు మట్టి ఖర్చులు ఇవ్వాలని, ఆదివారాలు, పండుగ సెలవులు వారాంతపు సెలవులు, 8గంటల పని దినాన్ని అమలు చేయాలని, మూడు కార్పొరేషన్ల పరిధిలోని ఎస్.ఎ.ఎఫ్.ఎ.లకు, జవాన్లకు వర్క్ ఇనిస్పెక్టర్లకు ప్రమోషన్లు కల్పించాలి, మున్సిపల్ కార్మికులందరికీ మొదటి ప్రాధాన్యతనిచ్చి డబుల్ బెడ్రూం, ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి. బయోమెట్రిక్ అటెండెన్స్ విధానంలో మార్పులు చేయాలి,పని ప్రదేశాల వద్దనే హాజరు తీసుకోవాలని అనే డిమాండ్లను అమలు చేయాలని ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు వెల్లడించారు.

## వరంగల్, జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ

మన మీ వార్త మే30: వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

శనివారం నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద , డీఎఫ్ఓ నిఖిత గార్లతో ఆర్ ఓ ఎఫ్ ఆర్ ల్యాండ్ సంబంధించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో హౌసింగ్, ఇరిగేషన్, విద్యుత్ శాఖలకు సంబంధించిన  అంశాలపై సమీక్షించారు.
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, ఆర్డీవో నర్సంపేట ఉమారాణి డి సి ఓ నీరజ ఈ సమావేశంలో నర్సంపేట ఆర్టీవో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## మల్లాపూర్ డివిజన్ లో సభ్యత్వ నమోదు విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

---- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, మే 30 ( మన మీ వార్త):




మల్లాపూర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాల్ నిర్వహించిన ఎస్ ఐ ఆర్, బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి  ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణను మరింత పెంచేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమం కీలకమని పేర్కొన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ నియోజకవర్గంలోని ప్రథమ స్థానంలో ఉండేలా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సభ్యత్వ నమోదు చేపడితేనే సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతమవుతుందని అన్నారు.ఈ సమావేశంలో మల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీభవన్‌లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ సమీక్ష సమావేశానికి హాజరైన ఉప్పల్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి




ఉప్పల్, మే 30 ( మన మీ వార్త):

గాంధీభవన్ ప్రాంగణంలోని ఇందిరా భవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు  మహేష్ కుమార్ గౌడ్ , ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్  మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్  మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్  మాట్లాడుతూ “మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో బూత్ ఏజెంట్లు, అన్ని డివిజన్ కమిటీలు మరియు అనుబంధ సంఘాల కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేయాలి. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలి” అని దిశానిర్దేశం చేశారు.టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్  మాట్లాడుతూ  “రాష్ట్రంలో త్వరలోనే ప్రారంభం కానున్న ““ ఎస్ ఐ ఆర్’ ప్రక్రియపై సమగ్రంగా చర్చించారు . క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్ అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు.మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సలహాలు, సూచనలు అందించారు సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనను ప్రతి గడపకు చేర్చాలి” అని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మల్కాజ్‌గిరి పార్లమెంట్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు  అనిల్ కుమార్ యాదవ్ , జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ , అసెంబ్లీ కోఆర్డినేటర్లు, నియోజకవర్గ ఇంచార్జిలు  మైనంపల్లి హన్మంతరావు ,  బండి రమేష్ , కోలన్ హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి స్పందిస్తూ “అధిష్టానం ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గంలో బూత్ ఏజెంట్లు, డివిజన్ కమిటీల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో కార్యకర్తలను భాగస్వామ్యం చేస్తాం. రేవంతన్న పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తాం” అని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త మృతి పార్టీకి తీరని లోటు

- మేఘన్న అభయ హస్తం ద్వారా మృతునికి ఆర్థిక సహాయం అందజేత

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 30 మన మీ వార్త



పెద్దమందడి మండలం పామిరెడ్డి పల్లి గ్రామంలో తన స్వంత వ్యవసాయ పొలంలో పనిచేసుకుంటూ అకస్మాత్తుగా మరణించిన పానుగంటి సామేలు ం% పెద్ద సాయన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మన ప్రియతమ నాయకులు వనపర్తి శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి  వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి మేఘన్న అభయహస్తం ద్వారా వారికి తక్షణ ఆర్థిక సహాయం 5000 రూపాయలు గ్రామ సర్పంచ్ మధిర మంజుల శ్రీశైలం ద్వారా అందజేయడం జరిగింది. పార్టీకి తీరనిలోటు అయ్యింది అని కార్యకర్తలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము వెంకటస్వామి,గ్రామ సర్పంచ్ మధిర మంజుల శ్రీశైలం, వార్డ్ సభ్యులు రాములమ్మ హనుమంతు కావాలి కృష్ణ, నరేష్ మాజీ సర్పంచ్ సిద్దయ్య తిక్కన్న రఘు గౌడ్,తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా ఆంధ్రప్రభ విలేకరి నెమ్మది వెంకటేష్ జన్మదిన వేడుకలు

- ఉప్పల్ ప్రెస్ క్లబ్( ప్రింట్, ఎలక్ట్రానిక్) ఆధ్వర్యంలో నిర్వహణ

ఉప్పల్, మే 30 ( మన మీ వార్త):




ఉప్పల్ ప్రెస్ క్లబ్( ప్రింట్, ఎలక్ట్రానిక్) ఆధ్వర్యంలో ఉప్పల్ ఆంధ్రప్రభ విలేకరి నెమ్మది వెంకటేష్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్, ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి,




ఉపాధ్యక్షుడు సురేష్, ప్రవీణ్, ప్రశాంత్, సాంస్కృతిక కార్యదర్శి షేక్ యాకూబ్ పాషా తదితరులు పాల్గొని నెమ్మది వెంకటేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. జర్నలిజం రంగంలో నెమ్మది వెంకటేష్ మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని క్లబ్ సభ్యులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు మీడియా ప్రతినిధులు పాల్గొని వెంకటేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, మీడియా రంగంలో నెమ్మది వెంకటేష్ అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

- వ్యవసాయ అధికార కవిత



మే 30 మన మీ వార్తా ప్రతినిధి వెల్దుర్తి

మాసాయిపేట మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రాన్ని శనివారం వ్యవసాయ అధికారిని కవిత చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి సంయుక్తంగా ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కవిత ఎస్సై చైతన్య రెడ్డి మాట్లాడారు. మెదక్ జిల్లా కలెక్టర్ ఆర్డిఓ ఆదేశాల మేరకు వ్యవసాయ పోలీస్ శాఖల ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ కమిటీగా ఏర్పడి పార్టీ ఫర్టిలైజర్ విత్తనాలు పురుగుల మందుల దుకాణాల్లో రిజిస్టర్ లను పరిశీలించి విత్తనాలను తనిఖీ చేశామన్నారు. స్టాక్ రిజిస్టర్ లైసెన్స్ కాపీ బిల్ బుక్ విత్తన నిల్వలు ఎరువుల నిల్వలు పరిశీలించామన్నారు. ఎరువుల విత్తన విక్రయాల్లో డీలర్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని బిల్లు పైన రైతు సంతకాలు తీసుకోవాలని సూచించారు. ఈ వర్షాకాలం రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని నకిలీ విత్తనాలను అమ్మినట్లయితే పోలీస్ శాఖ లేదా టాస్క్ ఫోర్స్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. డీలర్ రోజువారీగా క్రయవిక్రయాలను స్టాక్ బోర్డు పై కనిపించేలా ప్రదర్శించాలన్నారు. అధిక ధరలకు అమ్మిన ఎడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సెంట్రింగ్ మేస్త్రిలు చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి.

- కార్మిక నాయకులు కొయ్యాడా, బూడిద, యాదయ్య..
- క్షమాపణ చెప్పాలని కార్మిక సంఘం డిమాండ్.



జవహర్ నగర్ మే 30 మీ వార్త

సెంట్రింగ్ మేస్త్రిలు, తాపీ మేస్త్రీలపై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోని, బహిరంగ క్షమాపణ చెప్పాలని భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు కొయ్యాడా వెంకటేష్, అధ్యక్షులు చెన్నాపురం యాదయ్య, ప్రధాన కార్యదర్శి బూడిద వెంకటేష్, లు డిమాండ్ చేశారు. శనివారం జవహర్ నగర్ లో భవన నిర్మాణ కార్మిక సంంఘం కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ ..ఇంటి నిర్మాణ రంగంలో కీలక పాత్ర పోషించే తాపీమేస్త్రి లపై , సెంట్రింగ్ మేస్త్రీలు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇటీవల ఇంటి నిర్మాణానికి సంబంధించిన ఖర్చుల విషయంలో తాపీ మేస్త్రీలకు, సెంట్రింగ్ మేస్త్రీలకు మధ్య కొన్ని మనస్పర్ధలు వచ్చాయి. ఈ క్రమంలో తాపీ మేస్త్రీలను ఉద్దేశించి 'బ్రోకర్లు', 'దళారులు' అంటూ కొందరు చేసిన అనుచిత వ్యాఖ్యలు కార్మిక వర్గాన్ని తీవ్రంగా గాయపరిచాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఇల్లు నిర్మించడంలో మేస్త్రీ అనే వ్యక్తి ఆ ఇంటికి పెద్దమనిషి లాంటివాడు. అలాంటి గౌరవప్రదమైన స్థానంలో ఉన్న మేస్త్రీలను దళారులతో పోల్చడం చాలా బాధాకరమన్నారు. కార్మికుల మనోభావాలను దెబ్బతీసినందుకు సెంట్రింగ్ మేస్త్రి లు వెంటనే క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో భవిష్యత్తులో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. చిన్న, చిన్న మనస్పర్ధలు పక్కన పెట్టి సెంట్రింగ్ మేస్త్రీలు, తాపీ మేస్త్రీలు అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో ఎఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు వై మల్లేష్, నాయకులు కొయ్యడ ఐలయ్య, నాగునూరి యాదయ్య, సిహెచ్ రమణారెడ్డి, మరాఠిబాబు, కోట్ల చెన్నారెడ్డి, దుబాయి శ్రీను, బోడ శ్రీనివాస్, మురళి, శాంతయ్య, ఆర్. రాములు, కావురి కుమార్, టి. రామస్వామి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 30 మన మీ వార్త






జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించే వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రముఖులకు, అధికారులకు, ఆహ్వానితులందరికీ ఆహ్వానాలు, అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేడుకలకు వేదిక ఏర్పాట్లు సహా హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు పకడ్బందీగా కల్పించాలన్నారు. పోలీసు గౌరవ వందనంతో పాటు, బందోబస్తు కల్పించాలని పోలీసు అధికారులకు సూచించారు. వేడుకల ప్రాంగణంలో తాగునీరు, పారిశుద్ధ్య ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా వివిధ శాఖల స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా విజయవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, జెడ్పి సీఈవో యాదయ్య, సిపిఓ హరికృష్ణ, ఆర్డీవో సుబ్రహ్మణ్యం ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు....

# జల సంచాయ్ జన్ భాగేదారి కార్యక్రమం కింద జిల్లాలో ఇప్పటి వరకు చేసిన పనుల ఫోటోలను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆదేశించిన కలెక్టర్

- నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ పథకము ద్వారా జిల్లాలో నిరుపేద కుటుంబ యజమాని ఎవరైనా చనిపోతే కుటుంబానికి ఆర్థిక సహాయం
- జాతీయ ఉపాధి హామీ పథకం లో ప్రతిరోజూ 40 శాతం లేబర్ కు పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించిన కలెక్టర్
- గ్రామ పంచాయతీ కమ్యూనిటీ ప్రభుత్వ భవనాలలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలి
- వన మహోత్సవంలో భాగంగా సకాలంలో మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వించి సిద్ధంగా ఉంచాలని ఆదేశించిన
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 30 మన మీ వార్త





శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులు జె.ఎస్.జె.బి, జాతీయ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్, ఉపాధి హామీ పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జల సంచాయ్ జన్ భాగేదారి కార్యక్రమం పై సమీక్ష నిర్వహిస్తూ జిల్లాలో పడిన ప్రతి వర్షపు నీటి బొట్టును భూమిలో నిక్షిప్తం చేసి భూగర్భ జలాలు పెంచేవిధంగా కేంద్ర ప్రభుత్వం జె.ఎస్.జె.బి, పథకాన్ని తీసుకురాగా జిల్లాలో ఇప్పటి వరకు 1.14 లక్షల పనులు పూర్తి చేయడం జరిగింది. వాటన్నింటి ఫోటోలు తీసి ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. రేపు సాయంత్రం వరకు మాత్రమే సమయం మిగిలి ఉన్నందున యుద్ధప్రాతిపదికన ఫోటోలు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ పథకము పై సమీక్ష నిర్వహిస్తూ జిల్లాలో నిరుపేద కుటుంబ యజమాని ఎవరైనా చనిపోతే ఈ స్కీమ్ ద్వారా కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. ఇంతటి మంచి పథకాన్ని జిల్లాలో 2017 నుండి చనిపోయిన కుటుంబ యజమాని వివరాలు సేకరించి కుటుంబ సభ్యులతో ఇట్టి పథకం ద్వారా లబ్దిపొందేందుకు దరఖాస్తు చేయించాలని ఎంపీడీఓ లను ఆదేశించారు. ప్రతి పంచాయతీ సెక్రటరీ, టెక్నికల్ అసిస్టెంట్ లు ఈ బాధ్యతను తీసుకొని బాధిత కుటుంబాల నుండి దరఖాస్తులు తీసుకొని ఎంపీడీఓ ద్వారా అప్రూవ్ చేయించాలని సూచించారు. ఇప్పటి వరకు జిల్లాలో 265 దరఖాస్తులు మాత్రమే వచ్చాయని అవికూడా ఎంపీడీఓ లాగిన్ లో 205 దరఖాస్తులు పెండింగ్ లోనే ఉన్నాయని తెలియజేశారు. ఈ దరఖాస్తులు అన్ని యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జాతీయ ఉపాధి హామీ పథకం పై సమీక్షిస్తూ జిల్లాలో 100,602 యాక్టివ్ జాబ్ కార్డులు ఉన్నాయని వాటిలో ప్రతిరోజూ 40 శాతం లేబర్ కు పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఇంకుడు గుంతలు మంజూరు చేయాలని, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, అన్ని ప్రభుత్వ భవనాలలో ఇంకుడు గుంతలు మంజూరు చేసి పనులు పూర్తి అయ్యేవిధంగా చూడాలన్నారు.
ఈ సంవత్సరం వన మహోత్సవంలో భాగంగా సకాలంలో మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వించి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.
క్షేత్రస్థాయిలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు అంకిత భావంతో పని చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్యా నాయక్, జడ్పీ సి.ఈ.ఓ యాదయ్య, పిడి డీఆర్డిఓ ఉమాదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు....

# వనపర్తి జిల్లా -- ప్రభుత్వ జూనియర్ కళాశాలల పునఃప్రారంభం -- విద్యా సంవత్సరం 2026-27 ప్రారంభం

- జూన్ 1 నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ప్రారంభం
- ఇంటర్‌లో కొత్తగా ఎసిఈ గ్రూప్ ప్రవేశపెట్టిన విద్యామండలి
- విద్యార్థులకు డిజిటల్ బోధన, పోటీ పరీక్షల ప్రత్యేక శిక్షణ
- జిల్లాలో 12 కళాశాలల్లో ప్రవేశాలకు ఆహ్వానం

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 30 మన మీ వార్త



వనపర్తి జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 01-06-2026 నుండి విద్యా సంవత్సరం 2026-27 కొరకు పునఃప్రారంభం కానున్నాయి. జిల్లాలో మొత్తం 12 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు విద్యార్థులకు నాణ్యమైన ఇంటర్మీడియట్ విద్యను అందించడానికి సిద్ధంగా ఉన్నాయి. వనపర్తి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల (సహవిద్య), ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మరియు ప్రభుత్వ ఉర్దూ మాధ్యమ జూనియర్ కళాశాల కలిపి మూడు కళాశాలలు ఉన్నాయి. మిగిలిన కళాశాలలు కొత్తకోట, ఆత్మకూర్, పెబ్బేరు, శ్రీరంగాపూర్, పాన్‌గల్, ఖిల్లాఘనపూర్, వీపనగండ్ల, గోపాల్‌పేట మరియు పెద్దమందడి మండలాల్లో పనిచేస్తున్నాయి. జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సాధారణంగా ఎంపీసీ , బైపీసీ , సిఈసి గ్రూపులు అందుబాటులో ఉన్నాయి. అదనంగా కొన్ని కళాశాలల్లో హెచ్‌ఈసి మరియు వివిధ వృత్తి విద్యా (ఒకేషనల్ ) కోర్సులు కూడా నిర్వహించబడుతున్నాయి. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2 ఇంటరాక్టివ్ డిజిటల్ ప్యానెల్స్ (ఐడిపిఎస్ ), 2 ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (ఐఎఫ్పిఎస్ ) ఏర్పాటు చేయబడ్డాయి. ఫిజిక్స్ వాలా (ఫిజిక్స్ వాల్లాహ్ ) సహకారంతో ఎంసెట్ , నీట్ , ఐఐటీ - జీ (మైన్స్ ) మరియు క్లాట్ ప్రవేశ పరీక్షలకు సంబంధించిన డిజిటల్ తరగతులు నిర్వహించబడుతున్నాయి. తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి (టీజిబిఐఈ ) ఈ విద్యా సంవత్సరం నుండి ఎసిఈ (అకౌంటెన్సీ , కామర్స్ అండ్ ఎకనామిక్స్ ) అనే నూతన గ్రూపును ప్రవేశపెట్టింది. వాణిజ్య విద్యపై ఆసక్తి కలిగిన విద్యార్థులకు ఇది ఒక మంచి అవకాశం కానుంది. ఈ విద్యా సంవత్సరం నుండి ప్రథమ సంవత్సరం (ఫస్ట్ ఇయర్స్ ) పాఠ్యాంశాలు పూర్తిగా సవరించ బడ్డాయి. కొత్త సిలబస్‌కు సంబంధించిన పాఠ్యపుస్తకాలు మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు అవసరమైన పాత పాఠ్యపుస్తకాలు ఇప్పటికే అన్ని కళాశాలలకు చేరాయి. అలాగే ఈ విద్యా సంవత్సరం నుండి ప్రథమ సంవత్సరం సైన్స్ విద్యార్థులకు భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, వృక్షశాస్త్రం మరియు జంతుశాస్త్రం సబ్జెక్టులలో 15 మార్కులకు ప్రాక్టికల్స్ ప్రవేశ పెట్టబడ్డాయి. దీనివల్ల విద్యార్థుల్లో ప్రయోగాత్మక నైపుణ్యాలు పెంపొందుతాయి. గణితశాస్త్రం (మాథమాటిక్స్ ) పేపర్లలో బాహ్య పరీక్ష మార్కులు 75 నుండి 60 మార్కులకు తగ్గించబడగా, మిగిలిన 15 మార్కులు అంతర్గత మూల్యాంకనానికి (ఇంటర్నల్ అసెస్మెంట్ ) కేటాయించబడ్డాయి. అదేవిధంగా భాషా సబ్జెక్టులు మరియు హ్యూమానిటీస్ సబ్జెక్టులలో బాహ్య పరీక్ష మార్కులు 100 నుండి 80 మార్కులకు తగ్గించబడి, మిగిలిన 20 మార్కులు అంతర్గత మూల్యాంకనానికి కేటాయించబడ్డాయి. జిల్లాలోని పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు సమీప ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలు పొందాలని, ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్య, డిజిటల్ బోధన, ఉచిత పాఠ్యపుస్తకాలు, అనుభవజ్ఞులైన అధ్యాపకుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కోరారు...

## అమ్మ మాట -- అంగన్వాడి బడిబాట భారీ ర్యాలీ

తూప్రాన్, మనోహరాబాద్ మే 30. మన మీ వార్త ప్రతినిధి :-





ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమంలో ఉమెన్స్ వీక్ చివరి రోజున శనివారం తూప్రాన్‌లో "అమ్మ మాట -- అంగన్వాడి బడిబాట" పేరుతో అవగాహన ర్యాలీ నిర్వహించారుఈ ర్యాలీలో వార్డు కౌన్సిలర్ బొడ్డు రాధాకుమారి శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్వైజర్ వసుమతి, ఏఎస్ఐ,షీ టీమ్స్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు,హెల్పర్లు, తల్లులు మరియు చిన్నారులు పాల్గొన్నారు. మూడేళ్లు నిండిన ప్రతి చిన్నారిని అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ప్రజలకు అవగాహన కల్పిస్తు ర్యాలీ చేపట్టారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు ఎంతో దోహదపడతాయని, ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం, ప్రాథమిక విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ర్యాలీ సందర్భంగా పాల్గొన్న వారు "మూడేళ్లు నిండిన ప్రతి బిడ్డను అంగన్వాడిలో చేర్పిద్దాం" "పిల్లల భవిష్యత్తుకు అంగన్వాడే తొలి అడుగు" వంటి నినాదాలతో పట్టణ వీధుల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ప్రజల తీర్పు పరమావధి...

# వార్డు సమస్యల పైన ప్రత్యేక కార్యచరణ

విద్యుత్తు తాగునీరు డ్రైనేజీ మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

వనపర్తి ఎమ్మెల్యే సహకారంతో 14వ వార్డు అభివృద్ధి

ఓర్వలేక ఓటమి చెంది ఆరోపణలు చేస్తున్న నాయకులు

14వ వార్డు కౌన్సిలర్ పుట్టోజు శారద బ్రహ్మాచారి

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 30 మన మీ వార్త

వనపర్తి పట్టణ మున్సిపాలిటీలో ఎక్కడ కూడా త్రాగునీటి ఎద్దడి విద్యుత్ సమస్య లేదని కొంతమంది ఓర్వలేక గత మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటమి చెంది జీర్ణించుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల పైన తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వనపర్తి మున్సిపాలిటీ లోని 14 వ వార్డు కౌన్సిలర్ పుట్టోజు శారద బ్రహ్మాచారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల వేసవి కాలంలో విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని కొంతమంది చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టారు. గత మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజల తీర్పును పరమావధిగా తీసుకుంటూ వనపర్తి శాసనసభ్యుడు తూడి మేఘారెడ్డి తో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో ప్రతి వార్డులో పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు డ్రైనేజీలు, విద్యుత్తు లైట్లు, త్రాగునీరు, పార్కుల అభివృద్ధి తోపాటు ప్రతి విషయంలో కీలకంగా పనిచేస్తున్నామని వెల్లడించారు. వనపర్తి మున్సిపాలిటీలోని 14 వ వార్డులో రెండు పర్యాయాలు గెలుపొందడం వల్లనే ప్రజలు నమ్మకంతో నాణ్యతతో ఓట్లు వేసి గెలిపించిన సంగతి గుర్తు చేశారు. ప్రతినిత్యం వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పైన దృష్టి పెట్టి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు ఆసరా పెన్షన్లు, మహిళా సంఘాలకు రుణాలు, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తో పాటు అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చేపట్టి ప్రజా పాలనలో ప్రజా సమస్యలను ఎక్కడికక్కడ పరిష్కరిస్తున్నప్పటికీ కొంతమంది రాజకీయ లబ్ధి కోసం చేస్తున్న కుట్రలను ప్రజలు గమనించి తిప్పి కొట్టాలని 14వ వార్డు కౌన్సిలర్ పుట్టోజు శారద బ్రహ్మాచారి విజ్ఞప్తి చేశారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ రెండోసారి అధికారంలోకి వస్తుందని వనపర్తి మున్సిపాలిటీ చైర్మన్ పదవి కైవాసం చేసుకుంటుందని అందులో ఎలాంటి అనుమానం లేదని చెప్పారు. వనపర్తి మున్సిపాలిటీ చైర్మన్ తో అన్ని గ్రామ పంచాయతీలలో వార్డు నెంబర్ తో సహా సర్పంచ్ పదవులు గెలుపొందిన



విషయం గుర్తు చేశారు. త్వరలో జరగబోయే మండల పరిషత్తు ఎన్నికల్లో ఎంపీటీసీ సభ్యులు మండల పరిషత్ అధ్యక్షులు జడ్పీటిసిలు జిల్లా పరిషత్ అధ్యక్షుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం కొనసాగుతుందని అందులో ఎలాంటి అనుమానం లేదని జోష్యం చెప్పారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు సహకరించి కాంగ్రెస్ పార్టీ అడుగుజాడల్లో నడవాలని విజ్ఞప్తి చేశారు. తప్పుడు రాజకీయాలు తప్పుడు మాటలు ఆరోపణలు ప్రజలు ఎప్పటికప్పుడు గుర్తిస్తున్నారని ఆ సంగతి గుర్తుపెట్టుకోవాలని 14వ వార్డు కౌన్సిలర్ పుట్టోజు శారద బ్రహ్మాచారి సూచించారు....

# విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

- ప్రైవేటు విద్యా సంస్థలలో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు ఇవ్వాలి
- అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి
- ఆర్టీఏ అధికారులు పాఠశాలల బస్సులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి జిల్లా ప్రతినిధి మే 30 మన మీ వార్త

అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని జలగల్లా పీలుస్తున్న ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలపై విద్యార్థుల తల్లిదండ్రుల పక్షాన పోరాటం కొనసాగిస్తామని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... త్వరలోనే పాఠశాలలు, కళాశాలలు ప్రారంభం కాబోతున్న తరుణంలో విద్యాశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి ప్రైవేటు పాఠశాలల్లో విద్యా హక్కు చట్టం ప్రకారం 25% సీట్లను పేద విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాలని అన్నారు. జిల్లాలో కొందరు చదువుల పేరుతో వ్యాపారం చేస్తున్నారని, పాఠశాలల్లోనే పుస్తకాలు, యూనిఫామ్, టై, బెల్టు, షూ అమ్ముతూ అక్రమాలకు పాల్పడుతున్నారని, అలాంటి పాఠశాలలపై బీసీ పొలిటికల్ జేఏసీ ప్రత్యేక నిఘా పెడుతుందని హెచ్చరించారు. విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతున్న సందర్భాన్ని దృష్టిలో ఉంచుకొని ఆర్టీఏ అధికారులు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల బస్సుల ఫిట్నెస్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గతంలో అనేకసార్లు ప్రమాదాలు చోటుచేసుకుని విద్యార్థులు గాయపడి, మృతి చెందిన సందర్భాలను ఆయన గుర్తు చేశారు. నేడు ప్రభుత్వ విద్య గణనీయంగా మెరుగుపడిందని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. బీఈడీ, పీజీ పూర్తి చేసి ఎంతో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను బోధిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు కార్పొరేటు మోజులో పడి లక్షల



రూపాయలను వృధా చేసుకోవద్దని హితవు పలికారు. నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలకే తమ పిల్లలను పంపించేలా కృషి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రైవేటు పాఠశాలలు, కార్పొరేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయకపోతే వాటిని సీజ్ చేపించే వరకు బీసీ పొలిటికల్ జేఏసీ విశ్రమించదని హెచ్చరించారు. నామినల్ ఫీజులు తీసుకుంటూ, ఉత్తమ విద్య అందిస్తున్న పాఠశాలలకు మాత్రం తమ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వి వి గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, కృష్ణ ప్రసాద్, అస్కని రమేష్ తదితరులు పాల్గొన్నారు....

# పవన్ కళ్యాణ్‌పై విషప్రచారం ఆపాలి..!

- తెలంగాణలో పవన్ కళ్యాణ్‌ను అడ్డుకుంటామనడం హాస్యాస్పదం
- పవన్ కళ్యాణ్‌ను టార్గెట్ చేస్తే చూస్తూ ఊరుకోం..!
- రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగత విమర్శలా..? నాగేశ్వరరావు సమావేశంపై జనసేన ఫైర్
- రౌండ్ టేబుల్ సమావేశం పేరుతో వ్యక్తిత్వ హననం చేయొద్దు -- జనసేన జిల్లా నాయకుడు సిద్దు హెచ్చరిక

చెన్నూర్, మే 30 ( మన మీ వార్త జిల్లా ప్రతినిధి )

జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం పేరుతో కొందరు మేధావులుగా చెప్పుకునే వ్యక్తులు రాజకీయ ఎజెండాను అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని జనసేన పార్టీ జిల్లా నాయకుడు సిద్దు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. చెన్నూర్ పట్టణంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు.

పవన్ కళ్యాణ్ రాజకీయ జీవితాన్ని, ప్రజా సేవలను, పరిపాలనలో ఆయన పాత్రను విశ్లేషించాల్సింది పోయి వ్యక్తిగత జీవితాన్ని లక్ష్యంగా చేసుకుని మాట్లాడటం మేధావుల లక్షణం కాదని సిద్దు విమర్శించారు. ప్రజా



నాగేశ్వరరావు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన జనసేన జిల్లా నాయకులు సిద్దు

నాయకుడి విధానాలు, ఆలోచనలు, ప్రజలకు చేస్తున్న సేవలపై చర్చ జరగాల్సిన చోట వ్యక్తిగత అంశాలను ప్రస్తావించడం వెనుక రాజకీయ దురుద్దేశం దాగి ఉందని ఆరోపించారు.

**"కులాల మధ్య చిచ్చు పెట్టని ఏకైక నాయకుడు పవన్"**

పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణంలో ఎప్పుడూ కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో ప్రజలను విడదీయలేదని, అందరూ ఐక్యంగా కలిసి తమ హక్కుల కోసం పోరాడాలని మాత్రమే పిలుపునిచ్చారని గుర్తు చేశారు. సమాజంలో ఐక్యత, సామాజిక న్యాయం, యువత సాధికారత కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.

**"తెలంగాణ పవన్ కళ్యాణ్ పరాయి కాదు"**

పవన్ కళ్యాణ్ తెలంగాణలోకి రావడాన్ని అడ్డుకుంటామంటూ కొందరు చేస్తున్న వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని సిద్దు ఎద్దేవా చేశారు. తెలంగాణతో పవన్ కళ్యాణ్‌కు విడదీయరాని అనుబంధం ఉందని, ఆయన చిరునామా కూడా తెలంగాణేనని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల ప్రేమాభిమానాలు పవన్ కళ్యాణ్‌కు ఎప్పుడూ ఉన్నాయని, వాటిని ఎవరూ అడ్డుకోలేరని అన్నారు.

**"దుష్ప్రచారానికి గట్టి సమాధానం"**

పవన్ కళ్యాణ్‌పై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ తప్పుడు ప్రచారం సాగిస్తే జనసేన పార్టీ చూస్తూ ఊరుకోదని సిద్దు హెచ్చరించారు. రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగత విమర్శలకు దిగడం బలహీనతకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజా నాయకులపై బురదజల్లే ప్రయత్నాలు చేసే వారిని ప్రజలే తగిన సమయంలో తిరస్కరిస్తారని అన్నారు.

జనసేన శ్రేణుల్లో ఆగ్రహం

రౌండ్ టేబుల్ సమావేశం పేరుతో పవన్ కళ్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని చేసిన వ్యాఖ్యలు జనసేన కార్యకర్తలు, అభిమానుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించాయని సిద్దు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యక్తిగత దాడులు కొనసాగితే పార్టీ తరఫున మరింత బలమైన ప్రజాస్వామ్య పోరాటం చేపడతామని హెచ్చరించారు.

"పవన్ కళ్యాణ్‌పై రాజకీయంగా విమర్శలు చేయండి.. కానీ వ్యక్తిత్వ హననానికి పాల్పడితే సహించేది లేదు" అంటూ జనసేన జిల్లా నాయకుడు సిద్దు స్పష్టం చేశారు.

## ఆగ్రోస్ ఎరువుల షాపును ఆకస్మిక తనిఖీ చేసిన ఏవో కవిత ఎస్సై చైతన్య రెడ్డి.

తూప్రాన్/మనోహరాబాద్ మన మీ వార్త ప్రతినిధి





మాసాయిపేట మండల కేంద్రంలో అగ్రోస్ ఎరువుల షాపును ఏవో వి.కవిత,చేగుంట ఏస్ఐ చైతన్య రెడ్డి టాస్క్ ఫోర్స్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. స్టాక్ రిజిస్టర్, లైసెన్స్ కాపీ లు,బిల్లు బుక్ లు,విత్తననిల్వ లు,ఎరువుల నిల్వలు పరిశీలించారు. ఎరువుల,విత్తన విక్రయాల్లో డీలర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే రైతులకు రసీదు తప్పని సరిగా ఇవ్వాలని, బిల్లు పైన రైతు సంతకాలు తీసుకోవాలని, స్టాక్ బోర్డు,ధరల పట్టిక తప్పని సరిగా ప్రతి రోజు రాయాలని సూచించారు.

## కార్మికుల పక్షాన నిలిచే ఏకైక శక్తి సీఐటీయూ...

- జిల్లా నాయకులు చింతకింది అశోక్
- 56 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

జవహర్ నగర్ మే 30 మీ వార్త



ఐదు దశాబ్దాలకు పైగా రాజి లేని పోరాటాలతో కార్మికుల పక్షాన నిలిచిన ఏకైక శక్తి సీఐటీయూ అని మేడ్చల్ జిల్లా భవన నిర్మాణ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు చింతకింది అశోక్ అన్నారు. శనివారం బాలాజీ నగర్ లో సీఐటీయూ 56 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లేబర్ అడ్డా వద్ద కాప్రా సర్కిల్ భవన నిర్మాణ కార్మికుల అధ్యక్షులు దావత్ నాగేష్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ 1970 మే 30న ఏర్పాటైన సిఐటియు నేడు 56 వ వసంతంలోకి అడుగు పెట్టిందని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా కోట్ల మంది శ్రామికులకు అండగా నిలుస్తూ వారి జీవన ప్రమాణాల మెరుగుదల కోసం నిరంతరం పోరాడుతుందన్నారు. కార్మికులందరికీ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం చంద్రశేఖర్, ఉపాధ్యాయులు బలరాం కుమార్, రాజు, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## 27వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



పరకాల ప్రతినిధి మన మీ వార్త

పరకాల, మే 30: నరహంతక నక్సలైట్ గుండాలచే దారుణంగా హత్య చేయబడిన భారతమాత ముద్దుబిడ్డ, భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు, స్వర్గీయ గోడిశాల అరవింద్ గౌడ్ 27వ వర్ధంతి సందర్భంగా ఈ రోజు భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో బిజెపి పరకాల కార్యాలయంలో ఘనంగా వారికి వర్ధంతి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా అరవింద్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అరవింద్ గౌడ్ మేనల్లుడు ఆదిత్య సాయి మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి సేవలను, త్యాగాలను స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు.

ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి దేవునూరి మేఘనాథ్ మాట్లాడుతు అరవింద్ గౌడ్ దేశభక్తి, జాతీయవాద భావజాలంతో ప్రజల కోసం నిరంతరం పోరాడిన మహోన్నత నాయకుడని కొనియాడారు. సమాజ శ్రేయస్సు, జాతీయ సమైక్యత కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి, దేశ సమగ్రతను కాపాడడానికి ఆయన చేసిన కృషి నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. నక్సలైట్ హింసకు వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడి ప్రజల హక్కుల కోసం పోరాడిన అరవింద్ గౌడ్ త్యాగం ఎన్నటికీ మరువలేనిదని నాయకులు పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి బీజేపీ కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ మాట్లాడుతూ, స్వర్గీయ అరవింద్ గౌడ్ బిజెపి పార్టీ సిద్ధాంతాల కోసం, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప నాయకుడని అన్నారు. ఆయన ఆశయాలు, విలువలు భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలంతా ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజాసేవకు అంకితం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పరకాల పట్టణ మున్సిపల్ కౌన్సిలర్స్ కుక్కల విజయ్ కుమార్, ఆకుల లావణ్య శ్రీధర్ బిజెపి పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి సంగా పుషోత్తం, పరకాల మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, నాయకులు నారాయణదాసు, ఆకుల రాంబాబు, మరాఠీ నర్సింగ్, దుబాసి కృష్ణ ప్రసాద్, కుంటమల్ల గణేష్, ముత్యాల దేవేందర్, సంగా ప్రభాకర్ కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వర్గీయ గోడిశాల అరవింద్ గౌడ్ ఘనంగా నివాళులర్పించారు.

## ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకు దువ్వీకరణ పత్రం అందజేసిన ఉపసర్పంచ్



పరకాల ప్రతినిధి మన మీ వార్త

శాయంపేట మండల కేంద్రంలోని కొత్తగట్టు సింగారం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లలో సూపర్వైజర్ పుట్ట పుణ్యవతి ఆధ్వర్యంలో కెపోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పుణ్యవతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంగన్వాడీ విద్య సేవలు వినియోగించుకోవాలి అని,జూన్ మాసంలో 2 వ తేదీన అమ్మ ముద్ద కార్యక్రమం ప్రారంభం ఔతుంది, ఈ కార్యక్రమ ఉద్దేశం ఏంటి అంటే అంగన్‌వాడీ పిల్లలకు పోషకమైన, మిశ్రమ అల్పాహార ఎంపికలను (ఉప్మా మరియు కిచిడీ వంటివి) అందించడం ద్వారా బాల్యదశలో పోషకాహార లోపాన్ని ఎదుర్కోవడం. పిల్లల్ని మరో అమ్మల చూసుకొనే టీచర్స్ ఉన్నారు. కాబట్టి పిల్లలు ఎదిగే వయస్సులో చిన్న తనంలోనే ప్రైవేట్ బస్సులు ఎక్కిస్తూ, వెయ్యి ల కొలది ఫీజులు కడుతూ పిల్లలను మానసికంగా కృంగేల మన తల్లిదండ్రులే చేస్తున్నారు.కాబట్టి ఎదిగే వయస్సులో పిల్లలకి కావలసిన పోషకహారం,ఆటలు,పాటలు మరియు విద్య కార్యక్రమాలు నేర్పిస్తూ ఉండే ఈ అంగన్వాడి సెంటర్లో చాలా సౌకర్యవంతంగా ఉన్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూకిడి శివాజీ మరియు ఉప సర్పంచ్ కొత్తగట్టు సాయికృష్ణ చేతుల మీదిగా 5 సంవత్సరాలు నిండిన పిల్లలకి ధృవీకరణ పత్ర సర్టిఫికెట్స్ మరియు యూనిఫాములు అందించారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు దౌడు.మధుర, బలేరావు.రేవతి, మామిడి.సరిత, ఆశలు పెంబర్తి.నీల, రమాదేవి, పిల్లలు,గర్భిణీ స్త్రీలు, బాలాంతాలు,తల్లిదండ్రులు,యువతి యువకులు నాగరాజు,సురేష్ ,8వ వార్డు మెంబర్ పాల్వాయి స్వర్ణ పెంబర్తి వినయ్ తదితరులు పాల్గొన్నారు..

## వెల్లంపల్లిలో గులాబీ జోష్..

కాంగ్రెస్ వీడి బీఆర్ఎస్‌లో చేరిక..



పరకాల ప్రతినిధి మన మీ వార్త

పరకాల, మే 30: హనుమకొండ జిల్లా పరకాల మండలం వెల్లంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ ప్రధాన కార్యదర్శి ఆలేటి శ్రావణ్ కుమార్, నాయకుడు ఐరబోయిన అజయ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ అధ్యక్షుడు యాట వీరస్వామి ఆధ్వర్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరగా, ఆయన వారిని సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, బీఆర్ఎస్ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గుర్తించిన ప్రజలు తిరిగి పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో మరింత మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## వరంగల్, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం--2026 వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్




మన మీ వార్త మే30: వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

డాక్టర్ సత్య శారద శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

జూన్ 2న జరిగే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొననున్నందున పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వేడుకల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భద్రతా ఏర్పాట్లు, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాట్లు సాంస్కృతిక కార్యక్రమాలు, వేదిక ఏర్పాట్లు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లనుచేసేందుకు ముదస్తున్ ప్రణాళికలు పూర్తి చేసి అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, డీఆర్వో విజయలక్ష్మి, జడ్పీ సీఈఓ రాంరెడ్డి, వరంగల్ ఆర్డీవో సుమ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పిల్లల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలి

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా బాలల పార్లమెంట్ నిర్వహణ





మన మీ వార్త మే 30:వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా శు క్రవారం హనుమకొండలోని ఐడీఓసీ సముదాయంలో స్నేహ బాలికల పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని 12 మండలాల నుండి స్నేహ బాలికలు, ఉత్తమ ఉల్లాస్ అభ్యాసకురాలు, ఉత్తమ ఉల్లాస్ స్వచ్ఛంద కార్యకర్త, మహిళా సంఘాల అధ్యక్షులు మరియు సంబంధిత సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నిర్వహించిన బాలల పార్లమెంట్‌లో స్నేహ సంఘాల పురోగతి, ప్రస్తుత పరిస్థితులు, బాలల భద్రత మరియు రక్షణ, పాఠశాలలు మరియు గ్రామాల భద్రత, విద్య, పారిశుద్ధ్యం -- ఆరోగ్యం -- రవాణా, సాధికారత తదితర అంశాలపై బాలికలు చర్చించి తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. పిల్లలు తమ గ్రామాలు, పాఠశాలలు మరియు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడంతో పాటు వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. బాలల హక్కుల పరిరక్షణ, విద్యాభివృద్ధి మరియు సురక్షిత వాతావరణం కల్పించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, వయోజన విద్య ఉప సంచాలకులు, పోలీసు శాఖ అధికారులు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు బాలికలు ప్రస్తావించిన అంశాలను శ్రద్ధగా విని, వారి అవసరాలను పరిగణనలోకి తీసుకొని తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. సమాజ అభివృద్ధిలో బాలల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొంటూ కార్యక్రమంలో పాల్గొన్న బాలికలను అభినందించారు.

# గ్రామీణ అభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం..

– చల్లా ధర్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే..

హనుమకొండ, మే 29:పరకాల ప్రతినిధి మన మీ వార్త

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. శుక్రవారం హనుమకొండలోని తన నివాసంలో ఆత్మకూరు, దామెర మండలాలకు చెందిన సర్పంచులు, ఉపసర్పంచులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనుల పరిస్థితి, పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమం, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) అంశాలపై సమావేశంలో సమీక్ష నిర్వహించారు.

గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ల పాలనలో పనులు చేయకున్నా బిల్లులు తీసుకున్నారని,గ్రామాల అభివృద్ధికి నిధుల మంజూరు ఇవ్వడం లేదని,బిఆర్ఎస్ హయాంలో జరిగిన పారదర్శకపాలన కాంగ్రెస్ పాలనలో లేదని సర్పంచులు మాజీ ఎమ్మెల్యేకు తెలిపారు.

ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో పల్లె ప్రగతి, మిషన్ భగీరథ, రైతుబంధు వంటి పథకాల ద్వారా అభివృద్ధి వేగంగా జరిగిందని తెలిపారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీలకు సరైన నిధులు విడుదల కాకపోవడంతో సర్పంచులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ వంటి సమస్యలు పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. ప్రజలు,రైతులు,



మహిళలు, యువత కాంగ్రెస్ పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. పార్టీ నాయకులు గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఆత్మకూరు, దామెర మండలాలకు చెందిన సర్పంచులు, ఉపసర్పంచులు పాల్గొన్నారు.

## కాల్వరీ బాప్టిస్ట్ చర్చ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇర్షాద్ ఖాన్( ఉప్పల్ ఖాన్ )

ఉప్పల్, మే 30 ( మన మీ వార్త ):

ఉప్పల్ నియోజకవర్గంలోని బీరప్పగడ్డ డివిజన్ శ్రీనగర్ కాలనీలో పాస్టర్ మనోహర్ తమ స్వంత భవనంలో నిర్మించిన కాల్వరీ బాప్టిస్ట్ చర్చ్ నేడు అత్యంత వైభవంగా ప్రారంభించబడింది. ఈ పవిత్ర కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రాంతానికి చెందిన పలువురు పాస్టర్లు, క్రైస్తవ సంఘ పెద్దలు, చర్చి నాయకులు, విశ్వాసులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అనంతరం పాస్టర్ మనోహర్ గారి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో కూడా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) పాల్గొని కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) మాట్లాడుతూ, "ప్రార్థనా మందిరాలు సమాజంలో ప్రేమ, శాంతి, సోదరభావం మరియు మానవతా విలువలను పెంపొందించే పవిత్ర కేంద్రాలు. కాల్వరీ బాప్టిస్ట్ చర్చ్ ఈ ప్రాంత ప్రజలకు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందిస్తూ సమాజ సేవలో



ముందుండాలని కోరుకుంటున్నాను. మత సామరస్యం మరియు ఐక్యతే సమాజ అభివృద్ధికి బలమైన పునాది" అని అన్నారు. అలాగే పాస్టర్ మనోహర్ వారి కుటుంబ సభ్యులను అభినందిస్తూ, చర్చ్ నిర్మాణం ద్వారా సమాజానికి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. దేవుని ఆశీర్వాదాలతో ఈ చర్చ్ మరింత అభివృద్ధి చెంది ప్రజలకు సేవ చేసే ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన క్రైస్తవ సంఘ పెద్దలకు, పాస్టర్లకు, విశ్వాసులకు మరియు క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాస్టర్ మనోహర్ , వారి కుటుంబ సభ్యులు, కాల్వరీ బాప్టిస్ట్ చర్చ్ సభ్యులందరికీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా జిల్లా స్థాయి ప్రశిక్షణ శిబిరం

మేడ్చల్, మే 30 ( మన మీ వార్త):

భారతీయ జనతా పార్టీ కేంద్ర మరియు రాష్ట్ర నాయకత్వాల ఆదేశాల మేరకు మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి అధ్యక్షతన జిల్లా స్థాయి ప్రశిక్షణ శిబిరం విబిఐటి కళాశాలలో అత్యంత ఘనంగా మరియు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని బీజేపీ జాతీయ నాయకులు మురళీధర్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత నిర్మాణం, క్రమశిక్షణ, ప్రజలతో అనుసంధానం, భవిష్యత్తు రాజకీయ సవాళ్లను ఎదుర్కొనే విధానాలపై సమగ్ర మార్గదర్శనం చేశారు. ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ శిక్షణార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. జా తీయ నాయకులు మురళీధర్ రావు



మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని, సిద్ధాంత నిబద్ధత, క్రమశిక్షణ, నిరంతర ప్రజాసేవ ద్వారానే పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త సన్నద్ధంగా ఉండాలని సూచించారు. ఈ శిక్షణా శిబిరంలో జిల్లా పదాధికారులు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్ రావు, అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, జిల్లా కార్యదర్శి అంబటి వెంకటాచలం, బాలచందర్, వెంకట్రావు, కోరపాక అంజి, నాచారం డివిజన్ మహిళా



మోర్చా అధ్యక్షురాలు మంజులవాణి, వివిధ మోర్చాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల అధ్యక్షులు, శక్తికేంద్ర ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ సిద్ధాంతాలపై అవగాహన, సంస్థాగత బలోపేతం, ప్రజాసేవ పట్ల అంకితభావమే ఈ ప్రశిక్షణ శిబిరం ప్రధాన లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు.

## జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బడిబాట - - 2026 కన్వర్జెన్స్ సమావేశం

మన మీ వార్త మే 30:వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట -- 2026 కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయుటకు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించబడింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ, జిల్లాలో పాఠశాల వయస్సు గల ప్రతి బాలబాలికను పాఠశాలలో చేర్పించడం, బడి మానేసిన విద్యార్థులను తిరిగి విద్యా వ్యవస్థలోకి తీసుకురావడం, ప్రభుత్వ పాఠశాలల్లో గత విద్యా సంవత్సరంతో పోలిస్తే కనీసం 10 శాతం నమోదు (జుఅతీశీశ్రీఎవత్) పెంపు సాధించడం లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బడిబాట కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా నిర్వహిస్తూ గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.

అలాగే ఇంటింటి సర్వేలు, గ్రామ సభలు, తల్లిదండ్రుల సమావేశాలు, అవగాహన ర్యాలీలు, మైక్ ప్రకటనలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి శాఖ తమ పరిధిలో విద్యాశాఖతో సమన్వయం చేసుకొని రోజువారీ కార్యాచరణ ప్రణాళిక (ఋఎ-ఋఅంవ చాహ్ఱశీఅ ౌ్ర్రీఋఅ) రూపొందించి లక్ష్య సాధనకు కృషి చేయాలని తెలిపారు.

అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి బడిబాట కార్యక్రమం అమలు, మండలాల వారీ నమోదు లక్ష్యాలు, డ్రాపౌట్ విద్యార్థుల గుర్తింపు మరియు పునఃప్రవేశం, శాఖల సమన్వయం తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం నమోదు సాధనతో




పాటు విద్యార్థుల సంఖ్య పెంపునకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా జమీా డా. కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, బడిబాట కార్యక్రమంలో విద్యాశాఖ చేపడుతున్న చర్యలు, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాల కల్పన, విద్యార్థుల నమోదు పెంపు కోసం చేపట్టాల్సిన ప్రచార కార్యక్రమాలపై వివరించారు.

# ఐటిసి సంస్థ ఆధ్వర్యంలో చెరువు సుందరీకరణ

**సర్పంచ్ నూకల రాము యాదవ్ పాలకవర్గ సభ్యులు మరియు ఐటిసి బృందం**

**పర్యావరణ పరిరక్షణ నీటి సంరక్షణ**

**స్థానిక భాగస్వామ్యంతో చెరువుల వృద్ధి**

**ఐటిసి సంస్థ గ్రామాల అభివృద్ధికి ఎల్లవేళల కృషి**

**తూప్రాన్/ మనోహరాబాద్.మే 30 మన మీ వార్త ప్రతినిధి :-**

మెదక్ జిల్లామనోహరాబాద్ మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో ఐటిసి ఆధ్వర్యంలో చెరువు సుందరీకరణలో భాగంగా చెరువు కట్ట బలపరుచుట పూడికలు తీయుట ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పరచడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ నూకల రాము యాదవ్ పంచాయతీ పాలకవర్గ సభ్యులు మరియు ఐటీసీ బృందం. సర్పంచ్ మాట్లాడుతు కొండాపూర్ గ్రామ సుందరీకరణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నందుకు ఐటీసీ సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్ మాట్లాడుతు ఐటిసి సంస్థ స్థానిక భాగస్వామ్యంతో చెరువుల అభివృద్ధికి శ్రీకారం చుట్టిన సంస్థ యజమానియానికి ఐటిసి బంగారు భవిష్యత్తు నినాదంతో గతంలో కూడ ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టిందని ఈ సందర్భంగా తెలిపారు. చెరువుల కట్టల సుందరీకరణ పూడిక పనుల ద్వారా చెరువుల నిల్వ సామర్థ్యాయి పెరుగుతుంది కట్టల పటిష్టత చెరువు కట్టలను బలోపితం చేయడం వరద నీరు చెరువులోనికి రావాలని ముందస్తు చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. పర్యావరణ పరిరక్షణ నీటి సంరక్షణలో భాగంగా కాలుష్యాన్ని అరికట్టడానికి జీవ శుద్ధికరణ పద్ధతులను ఎవ్వరు చేయనివి వీరు చేయడాన్ని ప్రజలు అభినందిస్తున్నారన్నారు. కట్టల మీద మరి చుట్టుపక్కల పచ్చదనంతో ఉండేలా చూడటం వర్షపు నీరు భూమిలోకి ఇంకెలా ఇంకుడు గుంతలు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడం స్థానిక రైతులతో చెరువుల పరిరక్షణకు బలోపేతం చేయడం పర్యావరణ పరిరక్షణ పెంపు లక్ష్యంగా ఐటీసీ సంస్థ చెరువుల పునరుద్ధరణ పనులను కార్పొరేట్ సామాజిక బాధ్యతగా సంస్థ కృషి చేస్తుంది ఐటిసి సంస్థ గ్రామాల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తుంది ఈ కార్యక్రమంలో ఐటీసీ సంస్థ బృందం మరియు పంచాయతీ వార్డు సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు



# నిష్పక్షపాత విధులే పోలీసుల లక్ష్యం

**- రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్‌లో దిశానిర్దేశం.**

**- మెదక్ జిల్లా పోలీసు కార్యాలయం నుంచి పాల్గొన్న ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**

**మెదక్ మే 30 మన మీ వార్త ప్రతినిధి**

ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ ఐపీఎస్ సూచించారు. రాష్ట్రంలోని పోలీసు కమిషనర్లు,జిల్లా ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులు, క్షేత్రస్థాయి అధికారులతో శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పలు కీలక సూచనలు చేశారు. ఈ సమావేశానికి మెదక్ జిల్లా పోలీసు కార్యాలయం నుంచి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా వ్యవహరించాలని, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఫిర్యాదుల స్వీకరణ నుంచి కేసుల దర్యాప్తు వరకు ప్రతి దశలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ పోలీసు శాఖపై విశ్వాసం పెంపొందించేలా పనిచేయాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో క్రమశిక్షణతో పాటు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో వేగం



పెంచాలని సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు జిల్లా స్థాయి అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో గస్తీ నిర్వహణ, డయల్-100 కాల్స్‌పై స్పందన, ఫిర్యాదుల పరిష్కారం, బాధితుల ఇంటి వద్దకే వెళ్లి కేసుల నమోదు వంటి అంశాలపై సమీక్షించారు. రాష్ట్ర స్థాయిలో ఫిర్యాదుల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ జరుగుతోందని, పెండింగ్ కేసులు లేకుండా వేగంగా దర్యాప్తు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని ఎస్పీ సూచించారు. ప్రతి పోలీసు అధికారి ప్రజల సమస్యలపై స్పందిస్తూ అందుబాటులో ఉండాలని, విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించరాదని పేర్కొన్నారు. సిబ్బంది



ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు.

రాష్ట్ర పోలీసు శాఖ ప్రజాసేవల నాణ్యత పెంపుపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఫిర్యాదులు, కేసులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రతి ఫిర్యాదుపై సమయానుకూలంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల విశ్వాసమే పోలీసు శాఖకు బలమని, ఆ విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే దిశగా పనిచేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డియస్పి లు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సుభాష్ చంద్ర బోస్, సీఐ లు రాజశేఖర్ రెడ్డి, మహేష్, సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, ఆర్ఐ శైలందర్, ఎసై లు పాల్గొన్నారు.

# .అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు.





**- ఉద్యోగ విరమణ కాదు ఆరోగ్య రిత్య విరమణ.**

**- ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పదు.**

**- మారుమూల ప్రాంతాల్లో ఉద్యోగం చేయడం అదృష్టంగా భావించాలి.**

**- జిల్లా అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి.**

**మన మీ వార్త మే30: వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

మారుమూల గ్రామాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహించడం అదృష్టంగా భావించాలని, ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ కాదని ఆరోగ్యరీత్యా విరమణ అని జిల్లా అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మామిడాల ప్రకాష్ పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా వీడ్కోలు సమావేశం లో ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి మాట్లాడుతూ 61 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అనంతరం జిల్లా స్థాయి నుండి అటెండర్ స్థాయి వరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ పొందాల్సి ఉంటుందని, పదవీ విరమణ పొందిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. గతంలో పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు కొంతమేరకే లబ్ది పొందే అవకాశం ఉండేదని నేడు పలు రకాలుగా లబ్ధి పొందే అవకాశం లభించిందని అన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా అధికారి వరకు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న క్రమంలో ప్రజల మన్ననలు పొందడం గొప్ప విషయమని, అవే ప్రభుత్వ ఉద్యోగికి గౌరవం సంతృప్తి ఇస్తుందని అన్నారు. అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని అన్నారు.

పదవి విరమణ పొందిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి నిజమైన జీవితం ప్రారంభమవుతుందని, ఆరోగ్యం ఐశ్వర్యం జీవితంలో ముఖ్యమైన అని అన్నారు. క్రింది స్థాయి ఉద్యోగం నుండి ఉన్నత స్థాయి ఉద్యోగం పొందడానికి ఉద్యోగం చేసే సేవలే గుర్తింపునిస్తాయని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కష్టంతో ఇష్టంగా ఉద్యోగ బాధ్యత నిర్వహించాలని అన్నారు. పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు వారి జీవితాలు ఆరోగ్యకరంగా ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, సిబ్బంది, కుటుంబసభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పారిశుధ్య కార్మికులతో ప్రైవేట్ పనులు?

**పెదనపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శిపై ఆరోపణలు**

**కాసిపేట,మే 30:(మన మీ వార్త మండల ప్రతినిధి)**

కాసిపేట మండలంలోని పెదనపల్లి గ్రామంలో ప్రభుత్వ పారిశుధ్య కార్మికులతో ప్రైవేట్ పనులు చేయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామ పంచాయతీ కార్యదర్శి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య జన్మదిన వేడుకలకు సంబంధించిన ఫ్లెక్సీ ఏర్పాటు పనులను పారిశుధ్య సిబ్బందితో చేయించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ విధులకు కేటాయించిన సిబ్బందిని వ్యక్తిగత లేదా రాజకీయ కార్యక్రమాలకు వినియోగించడం నిబంధనలకు విరుద్ధమని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, డీపీవో దృష్టి సారించి విచారణ జరిపి, వాస్తవాలు తేలితే సంబంధిత అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.అయితే, ఈ ఆరోపణలపై గ్రామ పంచాయతీ కార్యదర్శి వివరణ తీసుకోవాల్సి ఉంది. సంబంధిత అధికారులు విచారణ జరిపి నిజానిజాలను వెలికితీయాల్సి ఉందని స్థానికులు కోరుతున్నారు.





## విద్యార్థుల సమగ్ర వికాసానికి క్రీడలు, దోహదం

**సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందజేసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**



**మన మీ మే 30:వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**



విద్యార్థుల సమగ్ర వికాసానికి క్రీడలు, దోహద పడతాయని జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయి అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీడబ్ల్యూఎంసీ ప్రత్యేకాధికారి, హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్యాంప్‌లో పాల్గొన్న విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ఆత్మీయంగా మమేకమై చెస్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, జూడో, యోగా తదితర క్రీడా విభాగాల ప్రదర్శనలను వీక్షించారు. విద్యార్థులతో కలిసి కొన్ని క్రీడా కార్యక్రమాల్లో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. అనంతరం వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విజేతలకు ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి క్రీడలు, యోగా ఎంతో దోహదపడతాయని అన్నారు. మే1 నుండి నెల రోజుల పాటు నిర్వహించిన ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో చెస్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, జూడో, యోగా తదితర విభాగాల్లో శిక్షణ అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.

వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు క్రీడలు, సాంస్కృతిక మరియు సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు భావన పెంపొందుతాయని తెలిపారు. గెలుపు-ఓటములను సమానంగా స్వీకరించే క్రీడాస్ఫూర్తి జీవితంలో విజయానికి పునాది అవుతుందని చెప్పారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు, వారి సామర్థ్యాలను మెరుగుపర్చేందుకు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చేందుకు చక్కటి వేదికగా నిలిచిందని కలెక్టర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ ముఖ్య వైద్యాధికారి డాక్టర్ రాజారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రవికుమార్, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, ఎస్ ఎఫ్ ఓ రాజేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఉన్నది -- తెలంగాణ ప్రగతి: దేవాపూర్‌లో భారీ ర్యాలీ



**కాసిపేట,మే 30:(మన మీ వార్త మండల ప్రతినిధి)**

కాసిపేట మండలంలోని దేవాపూర్ గ్రామపంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం "మహిళ ఉన్నది -- తెలంగాణ ప్రగతి" అనే నినాదంతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాపూర్ గ్రామ సర్పంచ్ సిడం రాందాస్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, సీసీలు, ఏపీఎం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మహిళల సాధికారత, అభివృద్ధిలో వారి పాత్ర, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉంటూ తెలంగాణ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని వక్తలు పేర్కొన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకం స్వీకరించిన సూరం సంపత్ కుమార్



**కాసిపేట,మే 30:(మన మీ వార్త మండల ప్రతినిధి)**

మంచిర్యాల జిల్లా సీసీసీ సింగరేణి గెస్ట్ హౌస్‌లో మాజీ కేంద్ర మంత్రి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ రచించిన "ప్రజల కథనే నా ఆత్మకథ" పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాసిపేట మండల బీజేపీ అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్ గ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా ఆత్మకథ పుస్తకాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, ప్రముఖులు దత్తాత్రేయ ప్రజాసేవా ప్రస్థానం, రాజకీయ అనుభవాలు సమాజ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సూరం సంపత్ కుమార్ మాట్లాడుతూ, బండారు దత్తాత్రేయ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని, ప్రజా సేవలో ఆయన చూపిన నిబద్ధత ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు , పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

బిజినెస్

## ఎల్ఐసీ ఇక రియల్టీపై ఫోకస్




**న్యూఢిల్లీ:** రియల్టీ ఆస్తుల నుంచి మెరుగైన రిటర్నులను సాధించాలని ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం ఎల్ఐసీ చూస్తోంది. ఇందుకుగాను విడిగా అనుబంధ సంస్థ ఏర్పాటు అవకాశాలను అన్వేషిస్తోంది. భారీగా ఉన్న ఆస్తులను సమర్ధవంతంగా నిర్వహించేందుకు వీలుగా తాజా ప్రణాళికలకు తెరతీయనుంది. కంపెనీ ఆస్తుల కనీస విలువ రూ. 60,000 కోట్లుగా అంచనా వేసింది. కార్యకలాపాల నిర్వహణలో భాగంగా గత 7 దశాబ్దాలుగా రియల్టీ ఆస్తులను సమకూర్చుకుంటున్నట్లు కంపెనీ సీఈవో, ఎండీ ఆర్.దొరైస్వామి పేర్కొన్నారు. వెల్లడించారు. సొంత వినియోగంతోపాటు రిటర్నులకు వీలున్న పెట్టుబడి వ్యూహాలతోనూ ఆస్తులను కొనుగోలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇటీవల కంపెనీ మొత్తం రియల్టీ పోర్ట్‌ఫోలియోపై పూర్తిస్థాయిలో సమీక్ష చేపట్టినట్లు తెలియజేశారు. తద్వారా కంపెనీకి లభిస్తున్న రిటర్నులు, ఆర్జన(ఈల్డ్స్)ను సమీక్షించడంతో పాటు.. మరింత మెరుగైన రిటర్నులకున్న అవకాశాలను అన్వేషించనున్నట్లు వివరించారు. అటు పాలసీదారుల రిటర్నులను పెంచడంతోపాటు.. ఇటు సంస్థ లాభదాయకతను మెరుగుపరిచే లక్ష్యం పూర్తిస్థాయిలో విశ్లేషిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఇండిగో లాభాలకు ఫారెక్స్ సెగ..
## క్యూ4లో రూ.2,537 కోట్ల నష్టం



**న్యూఢిల్లీ :** దేశీయ విమానయాన దిగ్గజం ఇండిగో లాభాలకు ఫారెక్స్ సెగ గట్టిగానే తాకింది. మార్చితో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ. 2,536.9 కోట్ల నష్టాలను చవిచూసింది. గడిచిన త్రైమాసికంలో సంస్థ ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొన్నదని, ముఖ్యంగా నిర్వహణ సమస్యలు అధికం కావడం, రూపాయి తరుగుదల మొత్తం లాభాలపై ప్రతికూల ప్రభావం చూపిందని ఇండిగో పేర్కొంది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో సంస్థ రూ. 3,067.5 కోట్ల లాభాన్ని గడించింది. అలాగే సమీక్ష కాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన మూడు శాతం ఎగబాకి రూ. 23,830.7 కోట్లకు చేరుకున్నట్టు ఇండిగో వివరించింది.

# నేరుగా ఆర్థిక శాఖ బృందాలే వచ్చేస్తున్నాయ్

### విధానాల రూపకల్పనకు క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ
### దేశవ్యాప్తంగా పరిశ్రమల సందర్శనకు ఆర్థిక శాఖ కసరత్తు

**న్యూఢిల్లీ:** ఆర్థిక విధానాలు .. బడ్జెట్ ప్రతిపాదనల రూపకల్పనకు, పశ్చిమాసియా సంక్షోభంపరమైన సవాళ్లను ఎదుర్కొనేందుకు తీసుకోతగిన చర్యల గురించి క్షేత్రస్థాయిలో సమాచారాన్ని సేకరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం దేశవ్యాప్తంగా ఫ్యాక్టరీలు, పరిశ్రమ క్లస్టర్లను సందర్శించడంపై కేంద్ర ఆర్థిక శాఖలో భాగమైన ఆర్థిక వ్యవహారాల విభాగం కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. దీని ప్రకారం ఆర్థిక శాఖలోని అదనపు కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి లేదా డైరెక్టర్ సారథ్యంలో అయిదుగురు వరకు సభ్యులతో బృందాలను ఏర్పాటు చేస్తారు. ఈ బృందాలు భారీ, మధ్య, చిన్న తరహా తయారీ యూనిట్లను సందర్శిస్తాయి. వివిధ రంగాల వ్యాప్తంగా విధానాలు, నిర్వహణపరమైన సవాళ్లను పరిశీలిస్తాయి. మౌలిక సదుపాయాలు, రెగ్యులేటరీ అవరోధాలు, సరఫరా వ్యవస్థలో అవాంతరాలు, నిధుల లభ్యతపరమైన సవాళ్లు, నైపుణ్యాల్లో కొరత, సాంకేతికత వినియోగం మొదలైన అంశాలు వ్యాపారాలపై చూపుతున్న ప్రభావాల గురించి నేరుగా తెలుసుకుంటాయి. ఒక్కో విడతలో కనీసం రెండు స్టార్టప్‌లతో పాటు తయారీ, ఇన్‌ఫ్రా, పరిశోధనలు తదితర రంగాల సంస్థలను సందర్శించి, పరిస్థితుల గురించి బృంద సభ్యులు తెలుసుకుంటారు. కొన్ని రంగాలపై ప్రభుత్వం గణనీయంగా వ్యయం చేస్తున్నప్పటికీ, వివిధ కారణాలరీత్యా ప్రైవేట్ పెట్టుబడులు ఇంకా పుంజుకోవడం లేదు. పశి?చమాసియా సంక్షోభం వల్ల రూపాయి బలహీనపడటం, క్రూడాయిల్ రేట్లు పెరగడం తదితర సవాళ్లు వీటికి తోడయ్యాయి. ఈ నేపథ్యంలోనే ఆర్థిక శాఖ కసరత్తు ప్రాధాన్యం సంతరించుకుంది.




# వాహనదారులకు షాక్.. సీఎన్‌జీ ధరలు మళ్లీ పెంపు

ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ (ఎంఎంఆర్)లో వాహనదారులకు మరోసారి ఇంధన భారం పెరిగింది. మహానగర్ గ్యాస్ లిమిటెడ్ (ఎంజీఎల్) సీఎన్‌జీ ధరలను కిలోకు రూ. 2 పెంచింది. దీంతో సీఎన్‌జీ ధర కిలోకు రూ. 84 నుంచి రూ. 86కు చేరుకుంది. శనివారం నుంచి కొత్త ధరలు అమల్లోకి వచ్చాయి.

**పీఎన్‌జీ ధరలకూ పెరుగుదల**

సీఎన్‌జీతో పాటు గృహ వినియోగానికి ఉపయోగించే పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) ధరలను కూడా ఎంజీఎల్ పెంచింది. యూనిట్‌కు 50 పైసలు పెంచడంతో ప్రస్తుతం వినియోగదారులు యూనిట్‌కు రూ. 52 చెల్లించాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం వల్ల 31 లక్షలకు పైగా కుటుంబాలపై ప్రభావం పడనుంది.

**పెరుగుతున్న గ్యాస్ సేకరణ ఖర్చులే కారణం**

దేశీయ గ్యాస్ కేటాయింపులు తగ్గడం, అధిక ధరలతో గ్యాస్‌ను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడటం, రూపాయి విలువ క్షీణించడం వంటి కారణాలతో గ్యాస్ సేకరణ వ్యయం గణనీయంగా పెరిగిందని ఎంజీఎల్ వెల్లడించింది. అయినప్పటికీ ఖర్చులను తగ్గిస్తూ వినియోగదారులకు గరిష్ఠ ప్రయోజనాలు అందించే మార్గాలను అన్వేషిస్తున్నట్లు సంస్థ తెలిపింది. ఇటీవలి కాలంలో సీఎన్‌జీ ధరలు పెరగడం ఇది రెండోసారి. గత మే 14న కూడా ఎంజీఎల్ కిలోకు రూ. 2 చొప్పున ధరలను పెంచింది. తాజా పెంపుతో ఆటోరిక్షాలు, ట్యాక్సీలు, బస్సులు సహా సీఎన్‌జీ ఆధారిత రవాణా సేవల నిర్వహణ వ్యయాలు మరింత పెరగనున్నాయి. ముంబై, థానే, నవీ ముంబైతో పాటు ఎంఎంఆర్‌లోని ఇతర ప్రాంతాల్లో ఈ ధరల పెంపు అమలులోకి వచ్చింది. ఎంజీఎల్ గ్యాస్ సరఫరా నెట్‌వర్క్ కళ్యాణ్, రాయ్‌గఢ్, రత్నగిరి, లాతూర్, ఉస్మానాబాద్, చిత్రదుర్గ, దావణగెరె వంటి ప్రాంతాలకు కూడా విస్తరించి ఉంది.


**పెట్రోల్, డీజిల్‌తో పోలిస్తే ఇంకా చౌకే**

ధరలు పెరిగినా కిలోమీటరుకు అయ్యే నిర్వహణ వ్యయపరంగా సీఎన్‌జీ ఇప్పటికీ పెట్రోల్, డీజిల్‌తో పోలిస్తే చౌకైన ప్రత్యామ్నాయంగానే కొనసాగుతోంది. ఇదే సమయంలో పెట్రోల్, డీజిల్ ధరలు కూడా పెరుగుతున్నాయి. ప్రస్తుతం ముంబైలో లీటర్ పెట్రోల్ ధర రూ. 111.21గా, డీజిల్ ధర రూ. 97.83గా నమోదైంది. దీంతో రవాణా రంగంపై ఇంధన వ్యయాల భారం మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.




# మళ్లీ హిట్ వికెట్‌గా సాయి సుదర్శన్ ఔట్..
# ఐపీఎల్ చరిత్రలో అరుదైన అప్రతిష్ట

ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్‌లో సాయి సుదర్శన్‌ని దురదృష్టం వెంటాడుతోంది. ఇప్పటికే క్వాలిఫయర్-1లో హిట్ వికెట్‌గా ఔటైన గుజరాత్ టైటాన్స్ ఓపెనర్.. తాజాగా క్వాలిఫయర్-2లోనూ అదే తరహాలో పెవిలియన్ చేరాడు. వరుసగా రెండు ప్లేఆఫ్ మ్యాచ్‌ల్లో హిట్ వికెట్‌గా ఔటవడంతో సాయి సుదర్శన్ ఐపీఎల్ చరిత్రలో అరుదైన రికార్డును తన పేరిట నమోదు చేసుకున్నాడు. గుజరాత్ టైటాన్స్ మరియు రాజస్థాన్ రాయల్స్ మధ్య జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. రాజస్థాన్ బౌలర్ బ్రిజేష్ శర్మ వేసిన 13వ ఓవర్‌లో సాయి సుదర్శన్ దురదృష్టవశాత్తు హిట్ వికెట్‌గా వెనుదిరిగాడు. ఆ ఓవర్‌లో ఐదో బంతిని బ్రిజేష్ శర్మ ఫుల్‌టాస్‌గా వేయగా, సాయి సుదర్శన్ ఆఫ్‌సైడ్ వైపు భారీ షాట్ ఆడేందుకు ప్రయత్నించాడు. బంతి బౌండరీ దిశగా వెళ్లినప్పటికీ, షాట్ ఆడే క్రమంలో అతని చేతిలోని బ్యాట్ జారి నేరుగా వికెట్లపై పడింది. దీంతో బేల్స్ కిందపడటంతో అంపైర్లు అతడిని హిట్ వికెట్‌గా ప్రకటించారు. ఈ ఔట్‌పై కామెంటరీ బాక్స్‌లో ఉన్న మాజీ భారత కోచ్ రవిశాస్త్రి సరదాగా స్పందించారు. "ఫెవికాల్ ఎక్కడ? బంక జిగురు ఎక్కడ?" అంటూ చమత్కరించడంతో ప్రేక్షకులు నవ్వుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ముఖ్యంగా క్వాలిఫయర్-1లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో కూడా సాయి సుదర్శన్ హిట్ వికెట్‌గా ఔటయ్యాడు. దీంతో వరుసగా రెండు ఐపీఎల్ మ్యాచ్‌ల్లో హిట్ వికెట్‌గా ఔటైన తొలి బ్యాటర్‌గా అతడు అప్రతిష్టను మూటగట్టుకున్నాడు. అయితే ఈ దురదృష్టకర ఔట్‌కు ముందు సాయి సుదర్శన్ మరో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. ఓపెనింగ్ భాగస్వామిగా కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి తొలి వికెట్‌కు 167 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ మ్యాచ్‌లో సాయి హాఫ్ సెంచరీ పూర్తి చేయగా, గిల్ అద్భుత శతకంతో జట్టుకు బలమైన పునాది వేశాడు.మరోవైపు ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 214 పరుగుల భారీ స్కోరు చేసింది. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ 96 పరుగులతో చెలరేగగా, రవీంద్ర జడేజా 45 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అనంతరం గుజరాత్ టైటాన్స్ ఛేదనలో సాయి సుదర్శన్ హిట్ వికెట్ ఘటన మ్యాచ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతుండగా, "అయ్యో సాయి.. మళ్లీ అదే దురదృష్టం", "ఇంత మంచి ఫామ్‌లో ఉన్న బ్యాటర్‌కు ఇలా జరగడం బాధాకరం" అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.



## 53 కేజీల కేటగిరీలో.. వినేశ్ పోగట్ ఫస్ట్ విక్టరీ

న్యూఢిల్లీ : ఆసియా క్రీడల కోసం జరుగుతున్న సెలక్షన్ ట్రయల్స్ బౌట్‌లో రెజ్లర్ వినేశ్ పోగట్ విక్టరీ కొట్టింది. ఇవాళ జరిగిన ఓపెనింగ్ బౌట్‌లో ఆమె 7-1 స్కోరు తేడాతో రెజ్లర్ జ్యోతిపై విజయం సాధించింది. మ్యాచ్ ప్రారంభంలో జాగ్రత్తగా ఉన్న వినేశ్ ఆ తర్వాత బౌట్ సాగుతున్న కొద్దీ మెరుగైన గేమ్‌ను ప్రదర్శించింది. తొలుత పుష్ పాయింట్, ఆ తర్వాత డబుల్ లెగ్ అటాక్‌కు దిగింది. ప్రత్యర్థికి ఎటువంటి పాయింట్లు ఇవ్వకుండా జాగ్రత్తపడింది. ఇక సెకండ్ పీరియల్‌లో వినేశ్ పోగట్ పూర్తిగా డామినేట్ చేసింది. రైట్ లెగ్ అటాక్‌ను వాడుకుని 3-0తో ఆధిపత్యం చాటింది. రెజ్లర్ జ్యోతి కూడా లెగ్ అటాక్‌కు దిగినా.. ఆ ఫైట్‌లో వినేశ్ విజేతగా నిలిచింది. కౌంటర్ అటాక్‌లో వరుసగా రెండు క్విక్ మూవ్స్‌తో 7-0 స్కోరు సాధించింది వినేశ్. జ్యోతి ఒక పుష్ ఔట్ పాయింట్ గెలుచుకున్నది. వినేశ్ తన తర్వాత బౌట్‌లో నిషూతో ఆడనున్నది. రెజ్లర్ వినేశ్‌కు తొలుత రెజ్లింగ్ సమాఖ్య సెలక్షన్ ట్రయల్స్‌లో పాల్గొనేందుకు అవకాశం ఇవ్వలేదు. దీంతో ఆమె సుప్రీంను ఆశ్రయించింది. అయితే 53 కేజీల కేటగిరీలో వినేశ్ ఆడేందుకు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.



స్పోర్ట్స్

## హిత్ శర్మ వద్దు..
## ముంబై కెప్టెన్‌గా అతడే సరైనోడు



ఐపీఎల్-2026 సీజన్‌లో ఘోర ప్రదర్శన తర్వాత ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీలో ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తీవ్రమైన మానసిక ఒత్తిడి, అంతర్గత విభేదాలు, శారీరక అలసటతో సతమతమవుతున్న ఆ జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యా.. ముంబై ఫ్రాంచైజీని వీడాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది సీజన్ మధ్యలోనే పాండ్యా తన నిర్ణయాన్ని టీమ్ మేనేజ్‌మెంట్‌కు తెలియజేసినట్లు ఐపీఎల్ సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. ఐపీఎల్-2024 సీజన్‌లో ముంబై ఇండియన్స్ యాజమాన్యం రోహిత్ శర్మను తప్పించి మరి తమ జట్టు పగ్గాలను హార్దిక్‌కు అప్పగించింది. కానీ వారి నమ్మకాన్ని పాండ్యా నిలబెట్టుకోలేకపోయాడు. ఆ సీజన్‌లో ముంబై ఇండియన్స్ పాయింట్ల పట్టికలో ఆఖరి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత సీజన్‌లో క్వాలిఫయర్-2 వరకు ముంబైని పాండ్యా తీసుకొచ్చాడు. కానీ తాజాగా ఎడిషన్‌లో మాత్రం పాండ్యా కెప్టెన్‌గా, వ్యక్తిగత ప్రదర్శన పరంగా దారుణంగా విఫలమయ్యాడు. 14 మ్యాచ్‌లు ఆడిన ముంబై ఇండియన్స్ కేవలం నాలుగింట గెలిచి పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానానికి పరిమితమైంది. దీంతో ముంబై ఇండియన్స్ యాజమాన్యం కూడా హార్దిక్ కెప్టెన్సీపై అసంతృప్తిలోనే ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఐపీఎల్-2027కు ముందు పాండ్యా నేరుగా మెగా వేలంలోకి వస్తాడా? లేదా ట్రేడింగ్ పద్ధతి ద్వారా మరేదైనా జట్టుతో ఒప్పందం కుదుర్చుకుంటాడా అనేది ఇంకా స్పష్టత లేదు. దీంతో వచ్చే ఏడాది సీజన్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్ ఎవరన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఐదు టైటిల్స్‌ను అందించిన రోహిత్ శర్మ మరోసారి ముంబై జట్టు పగ్గాలను చేపట్టేందుకు సిద్దంగా లేదని ఐపీఎల్ వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలో ముంబై తదుపరి కెప్టెన్ ఎవరన్న విషయంపై భారత మాజీ క్రికెటర్ వసీం జాఫర్ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. "ముంబై ఇండియన్స్‌కు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ బెస్ట్ ఛాయిస్. మళ్లీ రోహిత్ శర్మను కెప్టెన్‌గా నియమించడం అనేది వెనక్కి అడుగు వేయడమే అవుతుంది. ఎందుకంటే రోహిత్ వయస్సును కూడా పరిగణలోకి తీసుకోవాలి. ప్రస్తుత పరిస్థితుల్లో సూర్యనే బెటర్" అని జాఫర్ తన యూట్యూబ్ ఛానల్‌లలో పేర్కొన్నాడు.



## ఓటీటీలో దూసుకెళ్తున్న 'డ్రింకర్ సాయి'


ధర్మ మహేష్ హీరోగా కిరణ్ తిరుమలశెట్టి దర్శకత్వంలో ధర్మ మహేశ్ హీరోగా నటించిన చిత్రం 'డ్రింకర్ సాయి'. 'బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్' అనే ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కిన ఈ చిత్రం 2024 డిసెంబర్‌లో థియేటర్స్‌లో విడుదలై యావరేజ్ టాక్ సంపాదిం చుకుంది. కానీ దాదాపు ఏడాదిన్నర ఓటీటీలోకి వచ్చి.. ఇక్కడ మంచి టాక్‌తో దూసుకెళ్తోంది. జీ5 ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రం ప్రస్తుతం ఫ్రీ ఆన్ జీ5 విభాగంలో టాప్-1 ట్రెండింగ్ మూవీగా దూసుకుపోతూ ప్రేక్షకుల ఆదరణను సొంతం చేసుకుంటోంది. ఈ సినిమాలో ఒక సాధారణ యువకుడి జీవితంలో జరిగే పరిణామాలను, అతని ప్రేమ, ఆత్మగౌరవం, భావోద్వేగ సంఘర్షణలను ధర్మ మహేష్ ఎంతో నేచురల్‌గా నటించారు. కొన్ని కీలక సన్నివేశాల్లో ఆయన ఎక్స్‌ప్రెషన్స్, డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ ప్రేక్షకులను కట్టిపడేస్తున్నాయి. అందుకే థియేటర్లలో మంచి పేరు తెచ్చుకున్న ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలో మరింత పెద్ద స్థాయిలో ఆదరణ పొందుతోంది. అలాగే ఈ చిత్రంతో బెస్ట్ డెబ్యూ యాక్టర్‌గా దుబాయ్‌లో జరిగిన గామా అవార్డ్ అందుకున్నారు ధర్మ మహేష్. హీరోయిన్‌గా నటించిన ఐశ్వర్య శర్మ తన అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకోగా, ఆమెకు ధర్మ మహేష్‌తో ఉన్న కెమిస్ట్రీ సినిమాకు మరో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. అలాగే రీతూ చౌదరి, పోసాని కృష్ణ మురళీ, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, భద్రం, కిర్రాక్ సీత, ఫన్ బకెట్ రాజేష్, రాజ ప్రజ్వల్ తదితరులు తమ పాత్రలకు పూర్తి న్యాయం చేసి కథను మరింత బలపరిచారు.




## సందీప్ రెడ్డి వంగా బ్యానర్‌లో మ్యూజికల్ కామెడీ.. 'రోమాంచకం' ఫస్ట్ లుక్ రిలీజ్

'అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలతో సంచలన విజయాలను అందుకున్న స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సరికొత్త అవతారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. టాలీవుడ్ యువ నటులు సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్‌కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'రోమాంచకం'. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను సందీప్ సమర్పించబోతున్నాడు. ఈ సందర్భంగా సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సందీప్ రెడ్డి వంగా సోషల్ మీడియా ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా సినిమాపై తనకున్న ప్రేమను వ్యక్తపరుస్తూ ఒక ఎమోషనల్ నోట్ కూడా రాసుకొచ్చారు. చలనచిత్ర పరిశ్రమలో పంపిణీదారుగా తనకు ఇది మొదటి ప్రాజెక్ట్ అని వెల్లడించారు. కథ వింటున్నంత సేపూ తాను ఎంతగానో నవ్వుకున్నానని, ఈ వినోదం వెనుక ఒక బలమైన ఎమోషన్ కూడా దాగి ఉందని ఆయన పేర్కొన్నారు. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్‌పై ఎంతో వైవిధ్యమైన మ్యూజికల్ రొమాంటిక్ కామెడీ చిత్రంగా ఈ 'రోమాంచకం' సినిమా రాబోతోందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. మరోవైపు, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న భారీ చిత్రం 'స్పిరిట్' (రాజూఅతీత్) 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, క్రిషన్ కుమార్, ప్రభాకర్ రెడ్డి వంగా సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ సినిమాకు సంబంధించి విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లలో ప్రభాస్ షర్ట్‌లెస్ లుక్‌లో, ఒంటిపై గాయాలు, బ్యాండేజీలతో కనిపించి అభిమానుల్లో భారీ అంచనాలను పెంచేశారు. లాంగ్ హెయిర్, గడ్డం, మీసాలతో ఉన్న ప్రభాస్ లుక్.. సందీప్ వంగా మునుపటి చిత్రం 'యానిమల్'లో రణబీర్ కపూర్ లుక్‌ను గుర్తుచేసేలా ఉందని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. ఈ సినిమాలో తృప్తి దిమ్రి కథానాయికగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ పవర్‌ఫుల్ విలన్ పాత్రలో కనిపించబోతున్నారు.

## రూ.300 కోట్ల క్లబ్‌లోకి 'కరుప్పు'.. బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న సూర్య డివైన్ బ్లాక్‌బస్టర్




తమిళ స్టార్ హీరో సూర్య మరోసారి తన స్టార్ పవర్‌ను బాక్సాఫీస్ వద్ద నిరూపించారు. టాలెంటెడ్ దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన 'కరుప్పు' చిత్రం విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకులను ఆకట్టుకుంటూ విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. డివైన్ ఎలిమెంట్స్, కమర్షియల్ అంశాలు, భావోద్వేగాలతో రూపొందిన ఈ చిత్రం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన రూ.300 కోట్ల గ్రాస్ కలెక్షన్ల మైలురాయిని అధిగమించి కొత్త రికార్డు సృష్టించింది. సినిమా విడుదలైనప్పటి నుంచి అన్ని ప్రాంతాల్లోనూ అద్భుతమైన స్పందన లభిస్తోంది. ముఖ్యంగా సూర్య పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, ఎమోషనల్ పర్ఫార్మెన్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దీంతో కుటుంబ ప్రేక్షకులు, యువత, మాస్ ఆడియన్స్ నుంచి సమానమైన ఆదరణ లభిస్తోంది. 'కరుప్పు' కథలోని ఆధ్యాత్మిక నేపథ్యం, భారీ స్థాయి విజువల్ ట్రీట్, కమర్షియల్ ఎలిమెంట్స్ సమతుల్యత సినిమాకు ప్రధాన బలాలుగా నిలిచాయి. ప్రేక్షకులను ఆరంభం నుంచి క్లైమాక్స్ వరకు ఆసక్తిగా కట్టిపడేసే విధంగా దర్శకుడు ఆర్జే బాలాజీ కథను తెరకెక్కించారని సినీ విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు. ఇప్పటికే రెండు వారాల విజయవంతమైన రన్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం మూడో వారంలోకి కూడా అదే జోరుతో అడుగుపెట్టింది. సాధారణంగా పెద్ద సినిమాల వసూళ్లు రెండో వారానికే తగ్గుముఖం పడుతుంటాయి. కానీ 'కరుప్పు' మాత్రం వీక్‌డేస్‌లో కూడా బలమైన కలెక్షన్లు నమోదు చేస్తూ బాక్సాఫీస్ వద్ద తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. సినిమా విజయంలో సాంకేతిక విభాగం పాత్ర కూడా కీలకమైంది. యువ సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ అందించిన నేపథ్య సంగీతం, పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అలాగే ప్రముఖ సినిమాటోగ్రాఫర్ జి.కె. విష్ణు అందించిన అద్భుతమైన విజువల్స్ సినిమాకు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్.ఆర్. ప్రకాష్ బాబు, ఎస్.ఆర్. ప్రభు ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. భారీ నిర్మాణ విలువలు, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో తెరకెక్కిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటోంది. రూ.300 కోట్ల మార్క్‌ను దాటిన 'కరుప్పు' ఇప్పుడు మరిన్ని వసూళ్ల రికార్డులపై కన్నేసింది. మూడో వారంలో కూడా థియేటర్లలో బలమైన ఆక్యుపెన్సీ కొనసాగుతుండటంతో ఈ చిత్రం ఫైనల్ రన్ ముగిసే సమయానికి మరిన్ని చారిత్రాత్మక రికార్డులు సృష్టించే అవకాశాలు కనిపిస్తున్నాయి. సూర్య కెరీర్‌లోనే కాకుండా, తమిళ సినీ పరిశ్రమలో కూడా 'కరుప్పు' ఒక ప్రత్యేక విజయగాథగా నిలిచేలా కనిపిస్తోంది.

## 'హౌస్ ఆఫ్ ది డ్రాగన్' సీజన్ 3 ట్రైలర్ రిలీజ్.. జూన్ 22 నుండి స్ట్రీమింగ్!




హాలీవుడ్ పాపులర్ ఫాంటసీ డ్రామా సిరీస్ 'హౌస్ ఆఫ్ ది డ్రాగన్' సీజన్ 3 ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. వెస్టరోస్ సామ్రాజ్యంలో ఐరన్ థ్రోన్ కోసం జరిగే భీకర పోరాటాన్ని కళ్లకు కట్టినట్లు చూపించబోతున్నట్లు తెలుస్తుంది. రక్తపాతం లేకుండా కింగ్స్ ల్యాండింగ్ నగరాన్ని స్వాధీనం చేసుకుంటామని ట్రైలర్ ప్రారంభంలో రాన్యా టార్గేరియన్ చెప్పినప్పటికీ, పరిస్థితులు దానికి భిన్నంగా మారి ఆమె తన డ్రాగన్లు, సైన్యంతో నగరాన్ని ముట్టడించడం, అది అగ్నికీలల్లో చిక్కుకోవడం ఇందులో చూపించారు. ముఖ్యంగా అత్యంత రక్తపాతంతో కూడిన నౌకా యుద్ధంగా పేరొందిన 'బాటిల్ ఆఫ్ ది గల్లెట్'ను ఈ సీజన్‌లో చూపించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ క్రేజీ సిరీస్ భారతదేశంలో జూన్ 22 నుంచి 'జియోహాట్‌స్టార్' ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో స్ట్రీమింగ్ కానుంది.

## యాక్షన్ మోడ్‌లో కరిష్మా కపూర్.. ఆసక్తికరంగా 'బ్రౌన్' ట్రైలర్

బాలీవుడ్ సీనియర్ నటి కరిష్మా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్ 'బ్రౌన్'. ఈ సిరీస్ ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తుంటే.. సిరీస్ కోల్‌కతా నేపథ్యంలో సాగే ఒక సైకలాజికల్ క్రైమ్ థ్రిల్లర్ అని తెలుస్తుంది. ఒకప్పుడు నగరంలోనే అత్యుత్తమ పోలీసు అధికారిణిగా పేరు తెచ్చుకుని ఆ తర్వాత జరిగిన కొన్ని సంఘటనల వల్ల మానసిక క్షోభను అనుభవిస్తూ, మద్యానికి బానిసైన రీటా బ్రౌన్ (కరిష్మా కపూర్) అనే ఆఫీసర్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. నగరంలో ఒక ప్రముఖ వ్యాపారవేత్త కుమార్తె దారుణ హత్యకు గురికావడంతో, ఈ కేసును దర్యాప్తు చేయడానికి రీటా బ్రౌన్ మళ్లీ విధుల్లోకి రావలసి వస్తుంది. ఈ క్రమంలో ఆమె తన జూనియర్ ఆఫీసర్ ఇన్‌స్పెక్టర్ అర్జున్ (సూర్య శర్మ)తో కలిసి విచారణను ప్రారంభిస్తుంది. ఈ కేసును ఛేదించే ప్రక్రియలో వారు తమ వ్యక్తిగత జీవితంలోని బాధలను, గతాన్ని ఎలా ఎదుర్కొన్నారనేదే ఈ సిరీస్ కథాంశం. ఈ సిరీస్ గురించి కరిష్మా కపూర్ మాట్లాడుతూ, "రీటా బ్రౌన్ పాత్ర నేను ఇప్పటివరకు పోషించిన పాత్రల కంటే పూర్తి భిన్నమైనది. ఆమెలో ఎన్నో లోపాలు, బలహీనతలు ఉన్నప్పటికీ, జీవితంలో ముందుకు సాగే పట్టుదల ఉంది. ఈ కథలోని భావోద్వేగాలు నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి" అని పేర్కొన్నారు. అలాగే నటుడు జిష్శూ సేన్‌గుప్తా మాట్లాడుతూ, ఈ సిరీస్ కేవలం ఒక సాధారణ సస్పెన్స్ థ్రిల్లర్‌లా కాకుండా, ప్రతి పాత్రలోనూ ఎంతో లోతు, భావోద్వేగాలు ఉంటాయని, కోల్‌కతా నగరం ఈ కథలో ఒక ముఖ్యమైన భాగంగా నిలిచిందని చెప్పారు. అభినయ్ డియో దర్శకత్వంలో, జీ స్టూడియోస్ నిర్మించిన ఈ 'బ్రౌన్' వెబ్ సిరీస్ జూన్ 5 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ 'జీ5' లో స్ట్రీమింగ్ కాబోతుంది.



printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512